ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published from the Capital

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాజువల్ (249 సె. మీ వరకు)	సెం.మీ.	రు. 6/-
కంట్రాక్టు (250 సె. మీ 12 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టసు కంపెనీ మీటింగ్స్, పబ్లిక్ నోటీసు,టెండర్ నోటీసులకు	"	రు. 8/-
ఛైర్మన్ స్పీచ్	"	రు. 7/-
కాజువల్ పానల్		రు. 40/-
కంట్రాక్టు (26పానల్స్×12నెలలు) పానల్		రు. 30/-
ఐ. ఇ. ఎస్. ఎస్–సర్‌ఛార్జి 20%		

వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113824

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:– సర్క్యులేషన్ మేనేజర్,"ఆంధ్రభూమి" 36. సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3. ఆం.ప్ర.

సంపుటి : 17 సంచిక 48 * సికిందరాబాద్ 18–11–1976 గురువారం * 6 పేజీలు 25 పైసలు

భారత బల్గేరియా దేశాల మధ్య సహకార విస్తరణకు అవకాశాలు

ఇందిరాగాంధీతో చర్చలపట్ల ఝివకోవ్ సంతృప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

భారత్–బల్గేరియా మధ్య ఆర్థిక, తదితర రంగాలలో సహకారాన్ని విస్తరింప జేయడానికి గల అవకాశాలను గురించి బల్గేరియా అధ్యక్షుడు టోడోర్ ఝివ్‌కోవ్ నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో రెండున్నర గంటల సేపు చర్చలు జరిపారు.

చర్చల అనంతరం బల్గేరియా అధ్యక్షుడు ఝివ్‌కోవ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమ చర్చలు స్నేహ పూర్వక వాతావరణంలోసఫలవంతంగా జరిగాయనీ ఈ చర్చలు ఉభయదేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేయగలవని విశ్వసిస్తున్నానని అన్నారు.

ఉభయనాయకులు మొదట సహాయక అధికారులు ఎవ్వరూ లేకుండా 75 నిమిషాల పాటు చర్చలు జరిపిన అనంతరం ఉభయ వర్గాలకు చెందిన మంత్రులు, అధికారులు కూడా చర్చలలో పాల్గొన్నారు.

ఉభయ నాయకులు పరస్పరం తమ తమ భావాలను వ్యక్తం చేసుకుంటున్న సమయంలో ప్రాతినిధ్యవర్గాల అధికారులు రేపు ఉభయదేశాలమధ్య జరగవలసిన ఒప్పందం అంశాలను సిద్ధంచేశారు.

ఉభయదేశాలమధ్య వాణిజ్య నౌకల నిర్వహణ ఆర్థిక వైజ్ఞానిక, సాంకేతిక సహకారం, సాంస్కృతిక బృందాల మార్పిడిపై భారత–బల్గేరియా సంయుక్త కమిషన్ మూడవ సమావేశాల ఏర్పాటు ఒప్పందాలకై ఉభయవర్గాలవారు పత్రాలను సిద్ధంచేశారు.

1977లో ఉభయదేశాలమధ్య వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందంపై ఉభయ నాయకులు నేడు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వివరాలను రేపు పత్రికలకు విడుదల చేస్తారు.

ఉభయదేశాలమధ్య పరిష్కరించవలసి యున్న సమస్యలేవీలేవు. ఉభయదేశాల ఉన్నత నాయకులు పరస్పర దేశాల సందర్శన ద్వారా సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకొనడానికి అవకాశం ఉందన్న నమ్మకాన్ని ఉభయ నాయకులు వ్యక్తం చేశారు.

ఉభయ నాయకులు తమకు ఆందోళన కలిగించే అంతర్జాతీయ సమస్యలపై చాలా సేపు చర్చలు జరిపారు.

వివిధ దేశాల మధ్య సామరస్య ఆయుధ బలం తగ్గింపు భారత–బల్గేరియా ప్రాంతీయ రాజకీయ పరిణామాలను గురించి వారు చర్చించారు.

ఉభయ దేశాలు కలసి ఇతర దేశాలలో సంయుక్త అధ్వర్యంలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశాన్ని గురించి కూడా ఉభయ నాయకులు చర్చించారు. పారిశ్రామిక అభివృద్ధి సాంస్కృతిక సంబంధాలను గురించి ఉభయ ప్రాతినిధ్య వర్గాలు సవిస్తరంగా చర్చలు జరిపారు.

సంయుక్త కమిషన్ ఇంతవరకు నిర్వహించిన కార్యక్రమాల ప్రగతిపట్ల ఉభయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ చర్చల్లో ఇండియా పక్షాన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్ సరఫరాల శాఖ మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. వెల్లోడి. అదనపు కార్యదర్శి శ్రీ జె. ఎ. అజమానీ కూడా పాల్గొన్నారు.

రాజ్యాంగ సవరణబిల్లుకు విధానపరిషత్ ధ్రువీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును రాష్ట్ర విధాన పరిషత్ నేడు ఏకగ్రీవంగా ధ్రువీకరించింది. విధాన సభ నిన్ననే ఈ బిల్లును ఆమోదించింది. ఆ తర్వాత ఉభయసభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి.

విధాన పరిషత్‌లో నేడు తిరిగి. కొనసాగిన చర్చలో పాల్గొన్న సభ్యులందరూ రాజ్యాంగ సవరణలను సమర్థించారు.

బిల్లుపై స్వల్పకాలం పాటు జరిగిన చర్చకు సభానాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సమాధానం చెబుతూ, రాజ్యాంగాన్ని సవరించే హక్కు పార్లమెంటుకున్నదని స్పష్టీకరించారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఎదురయ్యే కొన్ని అడ్డంకులను తొలగించడానికి ఈ సవరణలను ఉద్దేశించినట్లు ఆయన తెలియజేశారు.

మంత్రి సమాధానం అనంతరం రాజ్యాంగ సవరణలను ధ్రువీకరించడానికి ప్రభుత్వం ప్రతిపాదించినతీర్మానాన్ని సభ మూజువాణీ వోటుతో తనఆమోద ముద్రను వేసింది.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ ఎ. చంగల్ రెడ్డి పాల్గొంటూ రాజ్యాంగం ప్రజలకు ఉద్దేశించిందని, రాజ్యాంగం కోసంప్రజలు కాదని అన్నారు.

స్వార్థపర శక్తుల జాతివిద్రోహ కార్యకలాపాలను అరికట్టడానికి ఈ సవరణలు అవసరమని శ్రీ పి. రామబ్రహ్మం (పి.డి.ఎఫ్.) చెప్పారు. శ్రీయుతులు వై.వి. కృష్ణారావు, శ్రీ ఎం. మాధవరావు, శ్రీటి. పాంచజన్యం, శ్రీయుతులు జె.ఎం.రాజమణిదేవి. కొండాపార్వతీదేవికూడారాజ్యాంగ సవరణలను సమర్థిస్తూ మాట్లాడారు.

సభ నిరవధికంగా వాయిదా పడడానికి ముందు ఆర్డినెన్స్‌ల స్థానే ప్రవేశపెట్టిన ఏడు బిల్లులను ఆమోదించింది.

లెబనాన్ యుద్ధంలో 60వేల మంది మృతి

జెనీవా, నవంబర్ 17 (రాయిటర్)

లెబనాన్ అంతర్యుద్ధంలో ఇంతవరకు అరవై వేలమంది మరణించారనీ ఇరవై లక్షలమంది క్షతగాత్రులయినారనీ లెబనాన్ సమాచారశాఖమంత్రి గస్సన్ తువేనీ చెప్పారు.

ముకరంజాహిరోడ్‌లో 14అంతస్తుల భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

రాష్ట్ర హౌసింగ్‌బోర్డు ఇక్కడ ముకరంజాహిరోడ్‌లో నిర్మించే 14అంతస్తుల భవనానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం శంకుస్థాపన చేసారు.

గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు.

కోటిన్నర రూపాయలఖర్చులో కూడిన ఈ భవనంలో తొలిదశ కార్యక్రమం క్రింద రెండు అంతస్తులు నిర్మిస్తారు. 15 మాసాలలో నిర్మాణం పూర్తికాగల (ఈ రెండంస్తులలో 142దుకాణాలు ఇతర కార్యాలయాలు కూడా ఉంటాయి. వీటికోసమై దాదాపు 69లక్షల రూపాయలు ఖర్చుఅవుతాయి. మొత్తం భవన నిర్మాణం దాదాపు నాలుగు సంవత్సరాలలో పూర్తికాగలదని ఆశిస్తున్నారు.

ఈ భవన నిర్మాణానికై గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి సంస్థ 57లక్షల రూపాయలు సమకూర్చినది. వర్తకులు కూడా కొంత సొమ్ము డిపాజిట్ చేసారు.

ఎడతెరిపిలేకుండా కురిసిన వానజల్లుల వల్ల ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రికాని, ఇతర ప్రముఖులు కాని ప్రసంగించలేకపోయారు.

సౌదీ అరేబియాలో భారత మాజీ రాయబారి శ్రీ జహీర్‌అహమ్మద్, హౌజింగ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ మహమద్ అమ్జదీఖాన్, కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్. మల్లికార్జునుడు, రీజినల్ ఇంజనీర్ శ్రీ మహమ్మద్ మొయినుద్దీన్, బోర్డు సభ్యుడు శ్రీ ఎస్. యాదగిరి ప్రభృతులు ఉత్సవానికి హాజరయ్యారు.

ప్రపంచ పోటీనుండి మిస్ ఇండియా ఉపసంహరణ

లండన్, నవంబర్ 16 (సమాచార్)

ప్రపంచ సుందరిపోటీ నుండి "మిస్ ఇండియా" నైనా బల్సావేర్ ఉపసంహరించుకున్నారు. గురువారంనాడు ఈ పోటీలు జరుగనున్నవి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాత్యహంకార విధానాలపట్ల నిరసనగా ఆమె ఈ పోటీనుండి ఉపసంహరించుకున్నారు. దక్షిణాఫ్రికానుండి శ్వేతజాతి యువతిఒకరు రంగుజాతియువతి ఒకరు మొత్తం ఇద్దరు ఈ పోటీకి వచ్చారు.

రాజ్యాంగ సవరణ బిల్లుకు కర్ణాటక అసెంబ్లీ ఆమోదం

బెంగుళూరు, నవంబర్ 17 (సమాచార్)

పార్లమెంటు ఆమోదించిన 44వ రాజ్యాంగ సవరణ బిల్లును కర్ణాటక విధాన సభ నేడు ధ్రువీకరించింది.

ఉత్పత్తి సామర్థ్యం పెంచి ధరలను తగ్గించాలని పారిశ్రామికులకు సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

ధరలు తగ్గడానికి పారిశ్రామికులు ఉత్పత్తి పంపిణీ పద్ధతులను సమర్థవంతం చేసుకోవాలని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం యువ పారిశ్రామిక వేత్తల జాతీయ మహాసభలో ఉద్బోధించారు.

మంత్రి సభకు రాలేదు. ఆయనప్రసంగపాఠాన్ని మరొకరు చదివారు. ధరలు తగ్గాలనగానే పన్నులు తగ్గాలనడం ప్రారంభిస్తారని ధరలస్థాయిని నిర్ణయించే ఇతర అంశాల గురించి ఆలోచించరెందుకని ఆయన ఆశ్చర్యం ప్రకటించారు. [illegible] నేపు ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలని ఆలోచిస్తారేకాని తమ బాధ్యత గురించి ఆలోచించరు. బాధ్యతలు లేకుండా హక్కులు ఎలా ఉండవో, వ్యాపారస్తులు తమ వంతు బాధ్యత నెరవేర్చకుండా రాయితీలు దొరకవు అని అన్నారు.

1960 ఆ ప్రాంతంలో ప్రైవేట్ రంగం ప్రదర్శించిన కార్యదక్షత ఇప్పుడు కనిపించడం లేదని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి క్రమంగా పెరగడంతో అనేక వస్తువులకు గిరాకీ ఏర్పడింది. ఈ గిరాకీని సవ్యంగా వినియోగించుకోడానికి ప్రయత్నాలు జరగడంలేదు. మార్కెట్‌లో నాసిరకం వస్తువులను నింపేస్తున్నారు. మంచి మన్నికైన, నాణ్యత గల వస్తువులను సరసమైన ధరలకు అందించే పథకాలను చేపట్టవచ్చునని ఆయన అన్నారు.

దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణమైన ఉత్పత్తి విధానాలను పాటించాలని, నిరుద్యోగ, నైరాశ్యాలకు లోనవుతూ వ్యర్థమైపోతున్న మానవ శ్రమశక్తిని వినియోగించుకోడానికి యత్నించాలని ఆయన సూచించారు.

మౌలానా భాషానీ కాలధర్మం

ఢాకా, నవంబర్ 17 (సమాచార్)

90 సంవత్సరాలు దాటిన వృద్ధరాజకీయ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భాషాని నేటి సాయంత్రం ఢాకావైద్య కళాశాల ఆసుపత్రిలో మృతి చెందినట్లు బి.ఎస్. ఎస్ తెలియజేసింది.

నేపాల్ రాజు బీరేంద్ర మాస్కో సందర్శన

మాస్కో, నవంబర్ 17 (రాయిటర్)

నేపాల్‌రాజు బీరేంద్ర నిన్న రాత్రి తాష్కెంటులో గడిపి నేడిక్కడికివచ్చారు.

రాజు బీరేంద్రతోపాటు నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కృష్ణరాజ్‌ఆర్యాల్‌కూడా ఇక్కడికి వచ్చారు.

శ్రీ కృష్ణరాజ్ ఆర్యాల్ గత ఆగస్టులో మాస్కో వచ్చారు. కాని రాజు బీరేంద్ర మాస్కో సందర్శించడం మాత్రం ఇదే ప్రథమం.

ఉభయదేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకొనే ఉద్దేశ్యంతో వారు ఇక్కడికి వచ్చారు.

వాతావరణంలో చైనా అణు పాటవ పరీక్ష

బొంబాయి నవంబర్ 7 (సమాచార్)

చైనా నేడు వాతావరణంలో అణు పాటవ పరీక్షను నిర్వహించినట్లు ఇక్కడ అణు ఇంధన విషయాలశాఖ వెల్లడించింది.

భారత కాలమానం ప్రకారం ఉదయం 11–30 గంటలకు లావ్‌నార్ రేంజిలో ఈ అణుపాటవ పరీక్ష జరిగింది. దీని శక్తి సుమారు రెండునుండి మూడు మెగాటన్నుల మధ్య ఉండగలదని భావిస్తున్నట్లు అణుఇంధనశాఖ వెల్లడించింది.

బాబా అణుపరిశోధనా కేంద్రంలోని వాతావరణాన్ని నమోదుచేసే కేంద్రాలన్నింటిలోనూ ఈ అణుపాటవ పరీక్ష సంకేతాలు స్పష్టంగా నమోదైనట్లు తెలియజేశారు.

పురుషుని కన్న స్త్రీ దేహంవిలువఎక్కువ

జూరిక్, నవంబర్ 17 [ఎ.ఎఫ్.పి]

మానవ శరీరాన్ని నిర్మించడానికి 60 లక్షల డాలర్లు వ్యయమవుతాయని స్విస్ రసాయన నిపుణుడు పీటర్ బిజెన్ అంచనా వేశారు.

అంటే పురుషుని శరీరంలో ఉండే ఒక్కొక్క దినుసుకు విలువ కట్టికూడితే అంతమొత్తం అవుతుందన్నమాట.

అయితే అలాగే ఒక స్త్రీ శరీరం విలువ ఇంకా ఎంతో ఎక్కువ అవుతుంది. ఈ విలువ పెరగడానికి ముఖ్య కారణం స్త్రీ శరీరంలోఉండే ప్రత్యేక హార్మోనులేనని ఆయన చెప్పారు. ఋతుక్రమాన్నికలిగించే హార్మోనులు ఒక్క గ్రాముకు 50 లక్షలడాలర్లు ఖరీదు చేస్తాయి.అలాగే చనుబాలుకలిగించే హార్మోనుల ధరఅంతకునాలుగు రెట్లు ఉంటుంది.

కీళ్ల నొప్పులకు ఆయుర్వేద చికిత్స విధానాల పరిశోధన

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

కీళ్ళనొప్పులకు (ఆమవాతం) ఆయుర్వేద చికిత్సా విధానాలపై పరిశోధనకై కోయంబత్తూర్‌లోని ఆయుర్వేద ట్రస్టుకు ఆర్థికసహాయం అందజేయడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ సమ్మతించింది.

భారత ప్రభుత్వ పక్షాన భారత వైద్య పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి. గోపాలన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయఆసియా ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ వి. టి. హెచ్. గుణరత్నే ఇందుకు సంబంధించిన ఒప్పందం పై సంతకాలు చేశారు.

23న చెన్నారెడ్డి నగరానికి రాక

హైదరాబాద్, నవంబర్ 17

ఉత్తరప్రదేశ్ గవర్నరు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నవంబరు 23న ఢిల్లీనుండి విమానంలో బయలుదేరి హైదరాబాదు వస్తారు. నవంబరు 28న విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్తారు. ఇక్కడ ఆయన సికిందరాబాదులోని తార్నాకలో స్వగృహంలో బసచేస్తారు.

దారిద్ర్యంపై నెహ్రూ భావాలు

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

దేశ దారిద్ర్యాన్ని విదేశీయులనుండి దాచాలని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఎప్పుడూ ప్రయత్నించలేదు.

ఈ విషయాన్ని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్ వెల్లడించారు.

గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ సత్యజిత్‌రాయ్ నిర్మించిన ఒక చలనచిత్రాన్ని విదేశాలలో చూపడానికి మొదట భారత ప్రభుత్వం అనుమతి నిరాకరించినది. అప్పుడు రాయ్ ప్రధాని నెహ్రూను కలుసుకొనగా ఆ ఉత్తర్వును మార్చి ఆచిత్రాన్ని విదేశాలలో చూపే అవకాశాం కల్పించారు

దేశంలో దారిద్ర్యం ఉంటే తప్పని. దాన్ని దాచుకోవాలని నెహ్రూ ఎన్నడూ భావించలేదని శ్రీ హక్సర్ తెలిపారు.

వాతావరణం

హైదరాబాద్, నవంబర్ 17

నగరంలో నేడు రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 24 డిగ్రీల సెంటిగ్రేడ్, కనిష్ఠ ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెంటిగ్రేడ్ గాలిలో తేమ 80 శాతం. వర్షపాతం 8 పాయింట్ మూడు మిల్లీమీటర్లు.

రేపు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. రాత్రిఉష్ణోగ్రతలో మార్పుఉండదు.

పౌరహక్కుల రక్షణ చట్టం రేపటి నుండి అమలుకానున్నట్లు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

ఈనెల 19 న రాష్ట్రమంతటా అస్పృశ్యతా నివారణ దినోత్సవం జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

1955 అస్పృశ్యతా నేరాల చట్టాన్ని ఈనెల 19 నుండి పౌరహక్కుల రక్షణ చట్టంగా పేర్కొననున్న దృష్ట్యా ఆరోజున రాష్ట్రమంతటా అస్పృశ్యతా నివారణ దినోత్సవం జరపాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ఈఉత్సవ సందర్భంగా ఆరోజున నిర్వహించవలసిన కార్యక్రమాలను గురించి అన్ని జిల్లాలకలెక్టర్లకు, హరిజన–సంక్షేమ శాఖ డైరెక్టరుకు ప్రభుత్వం ఆదేశాలు పంపింది.

ఈ చట్టం క్రింద అస్పృశ్యతపాటించడాన్ని ప్రత్యక్ష నేరంగా పరిగణింతరమే కాక అస్పృశ్యత పాటించేవారికి చట్ట ప్రకారం ఇదివరలో నిర్ణయించిన శిక్షను కూడా పెంచారు ఈ నేరానికి జైలుశిక్ష, జరిమానకూడా విధించేవీలునుకల్పించారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతవాసులైనా ఇతరుల పట్ల అస్పృశ్యతను పాటించేపక్షంలో వారందరికీ సామూహికంగాజరిమానవిధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది.

అదలా ఉండగా అస్పృశ్యత పాటింపు నేరంవల్లశిక్షకు గురైనవారు రాష్ట్రవిధాన సభకుగాని, పార్లమెంటుకుగాని ఎన్నికకై పోటీచేయడానికిఅర్హతనుకోల్పోతారు. ఇట్టి నేరాలను గురించి దర్యాప్తు చేయడంలో బుద్ధిపూర్వకంగా నిర్లక్ష్యమైఖరి ప్రదర్శించే ప్రభుత్వాధికారులు తాము అట్టి నేరాలను ప్రోత్సహిస్తున్నట్లుగా పరిగణింపబడతారు.

అసెంబ్లీకి మూడు నివేదికలు సమర్పణ

హైదరాబాదు, నవంబర్ 17 (ఎ.ఎస్.ఎస్)

సింగరేణి కాలరీస్ 55వ వార్షిక నివేదికను రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ కార్పొరేషన్. ప్రభుత్వరంగంలో గల పరిశ్రమల కమిటీ నేడు తమ నివేదికలను విధానసభకు సమర్పించాయి.

1975–76వ సంవత్సరానికి సింగరేణి కాలరీస్ కంపెనీకి 2 లక్షల 77 వేల 198 రూపాయలు లాభంవచ్చినట్లు 55వ వార్షిక నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ప్రతులను ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు సభకు సమర్పించారు.

నష్టాలతో నడుస్తున్న పరిశ్రమల యాజమాన్య వ్యవహారాలను స్వీకరించడానికి ఒక కొత్త కార్పొరేషను ఏర్పాటు చేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని ప్రభుత్వ రంగంలోగల పరిశ్రమల కమిటీ తన నివేదికలో వెల్లడించింది. కమిటీ అధ్యక్షులు శ్రీ శేషన్న ఈ నివేదికను సభకు సమర్పించారు.

1977 జూన్ ఆఖరు నాటికి రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ 857 ఇళ్ళను నిర్మించి పోలీసు శాఖకు అప్పగించినదని ఈ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది.

4లక్షలకుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యం సాధన

హైదరాబాద్, నవంబర్ 17

రాష్ట్రంలో ఈ యేడు 4 లక్షల మేరకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిన లక్ష్యం నేటి సాయంత్రానికే నెరవేరిందని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు ఆంధ్రభూమి ప్రతినిధికి చెప్పారు.

ఈ లక్ష్యాన్ని ఈనెల 19 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం నాటికి పూర్తి చేయాలన్న దృఢనిశ్చయంతో కృషి జరిగిందనీ. అనుకున్న దానికన్న ముందుగా నేటి సాయంత్రానికే ఈలక్ష్యాన్ని సాధించగలిగామనీ ఆయన చెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అనగా 1977 మార్చినాటికి రాష్ట్రంలో మొత్తం 6 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనికూడా ఆయన చెప్పారు.

1977 మార్చిలోగా 4 లక్షల ఆపరేషన్లు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించగా ఆ లక్ష్యాన్ని ఇప్పటికే సాధించిన రాష్ట్రం మార్చినాటికి 6 లక్షల ఆపరేషన్లు నిర్వహించడం సాధ్యమేనని ఆయన అన్నారు.

కరీంనగర్‌జిల్లాలో 12 గ్రామాలలోనూ మెదక్ జిల్లాలో 10 గ్రామాలలోను ఇద్దరూ లేక ముగ్గురు పిల్లలుగల యువదంపతులందరూ కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారని ఆయన చెప్పారు.

వాల్తేరులో వ్యాగన్ల సమాచార కేంద్రం

విశాఖపట్టణం, నవంబర్ 17

వినియోగదార్లకు వ్యాగన్ల రాకపోకల సమాచారాన్ని అందజేసే సౌకర్యాన్ని కల్పించడానికిగాను వాల్తేరు రైల్వేస్టేషన్ వద్ద వ్యాగన్ల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

విజయవాడ మద్రాసు మధ్య రాకపోకలకు ఆటంకం

హైదరాబాద్, నవంబర్ 17 (సమాచార్)

నంద్యాలకు సుమారు 75 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైఉన్న పెనుతుఫాను తీవ్రత తగ్గి పశ్చిమదిశగా పయనిస్తున్నట్లు వాతావరణ పరిశోధనా సంస్థ నేడిక్కడ తెలియజేసింది.

నిన్న సాయంత్రం నాలుగు గంటలకు మద్రాసుకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుఫాను గత అర్ధరాత్రి తర్వాత ఒంగోలు–నెల్లూరు మధ్య గల కోస్తా ప్రాంతాన్ని తాకింది.

ఈ తుఫాన్ ఫలితంగా విజయవాడ దాని పరిసర ప్రాంతాలలో నేటి ఉదయం సుమారు రెండు గంటలసేపు ఒకమాదిరి వర్షం కురిసింది. మధ్యాహ్నానికి ఆకాశం నిర్మలమైనదని, విద్యుచ్ఛక్తి సరఫరా, కమ్యూనికేషన్ వంటి అత్యవసర సర్వీసులకు అంతరాయం కలుగలేదని విజయవాడ నుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

గుంటూరు. దానిపరిసర ప్రాంతాలలో గత అర్ధరాత్రి నుండి ఉదయం 10 గంటలకు సుమారు 12 మిల్లీమీటర్ల వర్షంకురిసినట్లు వార్తలు అందాయి. ఇతర కోస్తా జిల్లాల నుండి తుఫానుకు సంబంధించిన వార్తలు ఇంకా అందలేదు.

రైళ్ళ రాకపోకలకుఅంతరాయం

విజయవాడ : రైలు కమ్యూనికేషన్ సంబంధాలు విచ్ఛిన్నమైన మూలంగా విజయవాడ మద్రాసు సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైళ్ళు అనేక గంటల ఆలస్యంగా నడుస్తున్నాయి. మద్రాసు నుండి నేటి ఉదయం ఇక్కడకు చేరుకోవలసిన మద్రాసు–హౌరా మెయిల్ సాయంత్రం నాలుగు గంటలకు వచ్చింది.

ఒంగోలు ఛాటి వెళ్ళే ఆర్. టి. సి. బస్సు సర్వీసులకు కూడా అంతరాయం కలిగింది. భారీ వర్షాల మూలంగా చెట్లు రోడ్లపై పడినందువల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం వాటిల్లింది.

తిరుపతి. మద్రాసు నుండి నేటి ఉదయం చేరుకోవలసిన బస్సులు సాయంత్రానికి కూడా రాలేదు.

పెనుగాలులతో పాటు కురుస్తున్న వర్షాల వల్లకోతకు అందిన ధాన్యపు పంటకు నష్టం వాటిల్లినట్లు మచిలీపట్నం నుండి వార్తలు అందాయి.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ సి.హెచ్. వెంకటరావు, న్యాయశాఖామంత్రి శ్రీ ఆసిఫ్‌పాషా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, కృష్ణాజిల్లా శాసనసభ్యులు నేడు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకుని ఇటీవల తుఫానువల్ల జరిగిన నష్టంగురించి వివరించారు.

తుఫాను బాధితులకు సకలసహాయం చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ యిచ్చినట్లు శాసనసభ్యుడు శ్రీ కాజ రామనాథం ఒక ప్రకటనలో తెలిపారు.

వినోదంపన్నులో అంచెలవారీపద్ధతి ద్వారా అదనంగా 40లక్షల రాబడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

విధాన సభ వినోదంపన్ను రెండవ సవరణబిల్లును నేడు ఆమోదించింది.

25 వేల జనాభాకు మించని పట్టణాలు గ్రామాలలో వినోదం పన్ను ఎగవేతను అరికట్టడానికై వినోదంపన్ను రెండవ సవరణ బిల్లును రూపొందించామని జనాభానుబట్టి అంచెలవారీ పద్ధతిలో పన్ను విధించే అవకాశాన్ని కల్పించామని ఈ బిల్లును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు. ఇందువల్ల అదనంగా 40 లక్షల రూపాయల ఆదాయం లభించగలదని. ఇప్పటివరకు ప్రదర్శన పన్నుగావసూలు చేసేది కూడా వినోదం పన్నులో కలిపి పంచాయత్‌లకు వినోదం పన్ను ఆదాయంలో 90 శాతం ప్రభుత్వం సమకూర్చుతున్నదని ఆయన వివరించారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో శ్రీయుతులు సి. వి. కె. రావు, ఎం. నాగిరెడ్డి, ఎ. శ్రీరాములు, పాగా పుల్లారెడ్డి. ఈశ్వరీబాయి, పి. శ్రీరామమూర్తి, కె. రంగదాస్ పాల్గొన్నారు.

ముఠా, జట్టు, హమాలీల బిల్లు

ముఠా, జట్టు. హమాలీలు, ఇతర శ్రామికుల ఉపాధి సంక్షేమ క్రమబద్ధీకరణ బిల్లును విధాన సభ నేడు ఆమోదించింది. ఈ బిల్లును కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రతిపాదిస్తూ దీని వల్ల రెండు లక్షల మంది శ్రామికులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. వీరికి కనీస వేతనాలను వైద్య తదితర సౌకర్యాలను కూడా ప్రభుత్వం సమకూర్చదలుస్తున్నదని ఆయన వివరించారు.

ఈ బిల్లుపై చర్చలో శ్రీయుతులు బి. రామశర్మ, ఎం. నాగిరెడ్డి అనంతవెంకటరెడ్డి, సి. హెచ్. పరశురామనాయుడు ఎ. శ్రీరాములు పాల్గొన్నారు.

దుకాణాలు, వ్యాపార సంస్థల సవరణ బిల్లు

రాష్ట్ర దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టాన్ని సవరిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లును కూడా విధాన సభ నేడు ఆమోదించింది.

ఐదేళ్ళ సర్వీసును పూర్తి చేసినవారికి గ్రాట్యుయిటీ చెల్లింపు చట్టాన్ని వర్తింపు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లును కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రవేశ పెట్టారు.

అంతకు ముందు ఆర్డినెన్స్‌ను ఆమోదించరాదని కోరుతూ శ్రీ సి. వి. కె. రావు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభ త్రోసిపుచ్చింది. సి. పి. ఐ. సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డిబిల్లుపై ప్రసంగించారు.

ఆక్రమణల తొలగింపు బిల్లు

అనధికారంగా ఆక్రమించుకున్న భూములను ఖాళీ చేయించడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లును చర్చ లేకుండానే సభ ఆమోదించింది.

అన్ని బిల్లులపైన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ప్రతిపాదించిన అనధికార తీర్మానాలను సభ త్రోసిపుచ్చింది.

రోడ్డు రవాణా రిక్రియేషన్ క్లబ్ సాంస్కృతిక పోటీలు

రాజమండ్రి, నవంబర్ 17

రాష్ట్ర రోడ్డు రవాణా రిక్రియేషన్ క్లబ్ 18 వ రాష్ట్ర స్థాయి సాంస్కృతి పోటీలు జిల్లా న్యాయమూర్తి శ్రీ మాధవరావు నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజరు శ్రీ ఎం.అనంత సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆర్థిక కార్యక్రమ సందేశాలతో 1977 డైరీ

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

అఖిల భారత మహిళా మహాసభస్వయం ఉపాధికల్పన విభాగం ఆధ్వర్యంలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ సందేశాలతో రూపొందించిన 1977 సంవత్సరం డైరీని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అమ్మకానికి విడుదల చేశారు.

దేశం నలుమూలలా జరుగుతున్న నూతన ఆర్థిక కార్యాక్రమాలకు చెందిన ఫోటోలు, ప్రధాని ఉపన్యాసాల నుండి సేకరించిన సందేశాత్మక వాక్యాలనుకూడా ఈ డైరీలో ప్రచురించారు.

శ్రీమతి ఉషా అహూజా ఈ డైరీని రూపొందించారు.

పంచాంగం

గురువారం, నవంబర్ 18

స్వస్తిశ్రీ చాంద్రమాన నలనామ సంవత్సర కార్తీక కృష్ణ ఏకాదశి ఉదయం గం 10-19 ని॥ల వరకు. తదుపరి ద్వాదశి హస్త రాత్రి గం. 12-52 ని॥ ల వరకు. తర్వాత చిత్త వర్జ్యం ఉదయం గం. 10-39 ని॥ల నుండి గం. 12-07 ని॥ల వరకు.

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, గృహవసతి యందు కూర్పులకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు. నూత్న ప్రయత్నములకు శుభము కాదు. వ్యాపారపు ఒప్పందములకు బహిరంగ సభలకు శుభముకాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు, స్థిరము. పేర్లు ధర యథాతథముగా ఉండును. నూనెగింజల ధర హెచ్చును, ప్రత్తి, ఆపరాల ధర తగ్గును.

ఆంధ్రభూమి

గురువారం, నవంబర్ 18

సహనం, నిబ్బరం

గౌహతిలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టడానికి వర్కింగ్ కమిటీ తయారు చేసిన ముసాయిదా తీర్మానంలో ఇండియా, బాంగ్లాదేశ్ సంబంధాల ప్రస్తావన ఉండడం సహజం, అనివార్యం:- ఇండియా పట్ల బాంగ్లాదేశ్ అనుసరిస్తున్న "కవ్వించే" వైఖరి శోచనీయంగా ఉందని తీర్మానం పేర్కొంది:- బాంగ్లాదేశ్ ప్రభుత్వం ఆంతరంగికంగా కొన్ని సమస్యల నెదుర్కొంటున్నది:- అవి ఆ దేశం సుస్థిరతకు, రాజకీయాలకు సంబంధించినవి:- వాటిని పరిష్కరించుకోలేని ఢాకా ప్రభుత్వం ఇండియాతో నిష్కారణంగా కయ్యం పెట్టుకుంటున్నది:- రెండు దేశాల ప్రతినిధులు ముఖాముఖి సంభాషణల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం ఒక్కటే సముచితమార్గమని తీర్మానం ఇంకొక్కసారి గట్టిగా ప్రకటించింది:- భారతదేశం ఎంత సమరస భావంతో ప్రవర్తిస్తున్నా ఢాకా పాలకులు మొండి వైఖరి నవలంబిస్తున్నందుకు విచారం వ్యక్తీకరించింది:- 1975లో బాంగ్లాలో జరిగిన సంఘటనలు పరమ దారుణమైనవి:- ఐనప్పటికీ అవి ఆదేశం ఆంతరంగిక విషయాలు కనక వాటితో మనకి ప్రమేయం లేదనుకుందాము:- ఐతే ఉపఖండంలో శాంతి సుస్థిరతలకు, ఉభయదేశాల శ్రేయస్సుకూ సహకారంతోడ్పడుతుంది కాని వైరధోరణి కాదు:- వర్కింగ్ కమిటీ తీర్మానం వాస్తవ పరిస్థితిని ఎ. ఐ. సి. సి సభ్యులకూ, బయటి ప్రపంచానికీ వివరించడానికి ఉద్దేశించబడింది:- రెండు దేశాల సంబంధాలలోను ప్రతిష్టంభన ఏర్పడింది:- బాంగ్లా పాలకులలో పరివర్తన రానంతవరకు పరిస్థితిలో మార్పురాదు:- అదెంత నిజమో రాజకీయ రంగంలో పరివర్తనలు అంత సులభంగా రావనేది కూడా అంతే నిజం:- తమ దేశంలోని రాజకీయ అస్తవ్యస్తాలను సరిదిద్దడానికిశక్తిచాలని ఢాకా పాలకులు అక్కడి ప్రజల దృష్టి మళ్ళించడానికి ఇండియాపట్ల ద్వేష ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు:- ఇందులో కొత్త ఏమీలేదు:- ఒకరకం ప్రభుత్వాలు ఈ ప్రక్రియను చిరకాలంనుండి చాలాదేశాలలో అనుసరిస్తున్నాయి:- బాంగ్లా పాలకులు కూడా అదే చేస్తున్నారు:- వాళ్ళలో పరివర్తన తీసుకురావడం ఇండియాకు సాధ్యంకాదు:- అలాగని వాళ్ళ వైఖరిని విస్మరించడం కుదరదు:- ఢాకా పాలకులు భారత దేశానికి నిష్కారణంగా సమస్యలు తెచ్చిపెడుతున్నారు:- ఈ విషయాన్ని ప్రపంచానికి సుబోధకం చెయ్యడమే వర్కింగ్ కమిటీ తీర్మాన ఉద్దేశం:-

బాంగ్లా ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఇండియా మీద అభాండాలు వేసి కయ్యానికి కాలు దువ్వుతున్నది:- రానురానువాళ్ళ ఇండియా వ్యతిరేకప్రచారం వృత్తి హెచ్చుతున్నది:- ఫరక్కా సమస్యను తీసుకు వెళ్ళి ఐక్యరాజ్య సమితిలో ఫిర్యాదు చేసింది. కాని ఆ ఫిర్యాదులో బొత్తిగా పస లేదు:- సమితి ప్రత్యేక రాజకీయ కమిటీ బాంగ్లాదేశ్ ప్రతినిధి మొన్న మాట్లాడుతూ, ఫరకా సమస్య విషయంలో సమితి సెక్రటరీ జనరల్ జోక్యం చేసుకొని స్వయంగా మధ్యవర్తిత్వం వహించాలని పట్టుబట్టారు:- మనుషుల్ని కాని, ప్రభుత్వాల్ని కాని వైరబుద్ధి ఎంత వరకైనా దిగజార్చుతుంది:- బాంగ్లా ప్రతినిధి వితండ వాదానికి అదే కమిటీలో మన విదేశాంగ శాఖ సెక్రటరీ శ్రీ జగత్ మెహతా గట్టి సమాధానం చెప్పారు:- గంగానదీ జలాలకు సంబంధించినంత వరకు వివాదమనేదీ లేనేలేదనీ, ఇండియా కున్న సహజమైన హక్కుల్ని కాదనడం ఎవరి తరమూ కాదనీ ఖచ్చితంగా చెప్పారు: బాంగ్లాదేశ్ ... చనం కోసం ఇండియా చేసిన త్యాగాన్ని గుర్తు చేశారు:- ఒక దేశంకోసం మరొక దేశం అంతటి మహత్తర త్యాగం చేసిన సంఘటన చరిత్రలోనే మరొకటి లేదనే సంగతి అందరూ తెలుసుకోవాలన్నారు:- చేసిన త్యాగానికి ప్రతిఫలంగా కృతజ్ఞతను మనం ఆశించడం లేదనీ, ఐతే బాంగ్లాదేశ్ వైఖరిలో ఎప్పటికైనా మార్పు వచ్చి రెండుదేశాల మధ్య సహకారం పునరుద్ధరించబడుతుందని ఆశిస్తున్నామనీ చెప్పారు:- సమస్య పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలు తప్ప మరొక మార్గం లేదన్నారు:-

ఢాకాప్రభుత్వం కొంచెం గతాన్ని నెమరు వేసుకుంటే బాగుంటుంది. 1971 డిసెంబర్‌లో బాంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా అవతరించిననాటి నుండి 1975 ఆగస్టు వరకు ఇండియా, బాంగ్లా దేశాల మధ్య సహకారం, అన్యోన్యాభిమానం వెల్లివిరిశాయి:- క్రిందటిసంవత్సరం ఆగస్టులో బాంగ్లాలో జరిగిన ఘాతుక చర్యల అనంతరం బాంగ్లా ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చి ఒక్కసారిగా పటం తలక్రిందులైంది:- అప్పటి నుండి నేటివరకు బాంగ్లా పాలకులు ఇండియాపట్ల ద్వేషబుద్ధినే ప్రదర్శిస్తున్నారు:- చివరకు ఫరక్కా సమస్యను అంతర్జాతీయం చెయ్యడానికి ప్రయత్నించారు:- ఢాకాఅనుసరిస్తున్న శుష్కవైరంవల్ల ఎవరికీ ప్రయోజనం లేదు:- ఈ ప్రతిష్టంభన ఎంతకాలంకొనసాగుతుందో తెలియదుకాని, భారత దేశం తన మూలా ప్రయోజనాలను విడనాడుకునే ప్రసక్తి లేదు:- అంచేత నిబ్బరంగా వ్యవహరించి ఢాకా ప్రభుత్వంలో పరివర్తన కోసం సహనంతో నిరీక్షిస్తుంది:-

అమ్మకం పన్ను సవరణ బిల్లుకు విధానసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (మూడవ సవరణ) బిల్లును విధానసభ నేడు ఆమోదించింది.

ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఈ బిల్లును ప్రతిపాదిస్తూ కేంద్ర అమ్మకం పన్ను చట్టాన్ని సవరించినందువల్ల రాష్ట్రానికి 7 నుండి 8 కోట్ల రూపాయల వరకు అమ్మకం పన్ను ఆదాయం తగ్గే పరిస్థితి ఏర్పడగా స్వల్పంగా అమ్మకం పన్నులో మార్పులు చేయాల్సి వచ్చిందని ఇందువల్ల ఒకటి నుండి రెండు కోట్ల మేరకే నష్టం ... అవుతుందని, ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయని ఆందోళన అవసరంలేదని ప్రభుత్వం ధరలు పెరుగకుండా గట్టి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయపువనరులలో అమ్మకంపన్ను ప్రధానమైనదని, న్యాయంగా రావలసిన దానిని రాబట్టుకొనడం, రావలసిన పన్ను రాకుండాపోతున్నప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని రాబట్టడం ప్రభుత్వ కర్తవ్యమని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రభుత్వం ఆహారధాన్యాల ధరలు పెరుగకుండా చూస్తున్నదని ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల అమ్మకంపన్ను వసూళ్ళు పెరిగాయని ఈ చట్టం అమలులో ఎవరికి ఇబ్బందికలుగకుండా చేయడానికి అమ్మకం పన్ను సలహాకమిటీలను రాష్ట్రస్థాయిలోను మండల స్థాయిలోను ప్రభుత్వం ఏర్పాటు చేసి వాని సలహాలను తీసుకుంటున్నారని హైదరాబాద్ జోనల్ కమిటీ సమావేశం ఇటీవలనే జరిగిందని ఆయన తెలిపారు.

ఇతర రాష్ట్రాలకు రవాణా అయ్యే ఆహార ధాన్యాలు ఇతర సరకులపై అమ్మకం పన్ను పెంచడం సబబు కాని ఇక్కడ వినియోగమయ్యే వానిపై పన్ను పెంచరాదని ప్రతిపక్షాల సభ్యులు కోరారు.

ఈ బిల్లుపై చర్చలో శ్రీయుతులు సి. వి. కె. రావు, వంకా సత్యనారాయణ, కె. రంగదాస్, ఎస్. వెంకటప్పయ్య, తుళ్ళూరిబాయి పాల్గొన్నారు.

కె.ఎస్. రాజన్ కుమార్తె వివాహం

హైదరాబాద్, నవంబర్ 11

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె.ఎస్. రాజన్ ఆయన సతి శ్రీమతి లక్ష్మి రాజన్ తమ కుమార్తె చి॥ సౌ॥ సుకన్యను బొంబాయికి చెందిన శ్రీ డి. కె. శంకరన్ కుమారుడు శ్రీ రామకృష్ణన్‌కిచ్చి సికింద్రాబాద్‌లోని వారి వసతిగృహం "రైల్ హౌస్" వద్ద నేడు వైభవోపేతంగా వివాహం జరిపించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ అక్బర్ అలిఖాన్, రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు, అధికారులు, అనధికారులు నగర ప్రముఖులు పలువురు ఈ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

నూతన దంపతులు చి॥ సౌ॥ సుకన్య చి॥ రామకృష్ణన్

విద్యార్థుల శ్రమదానంతో పంట కాలువ నిర్మాణం

సిద్దిపేట, నవంబర్ 17

సిద్దిపేట కళాశాలకు చెందిన ముప్పై మంది జాతీయ సేవా పథకం కార్యకర్తలు ఇటీవల నర్సాపూర్ గ్రామంలో పదకొండు రోజులు శ్రమదానం చేసి మూడు కిలో మీటర్ల పంట కాలువను నిర్మించారు. ఈ కాలువవలనఅదనంగానలభై ఎకరాలకు నీరు లభించగలదు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీ ఇక్బాల్ అహమద్ ముఖ్యఅతిథిగా వచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. విశ్వనాథం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ఈ కార్యకర్తలను అభినందించారు. జాతీయ సేవాపథకం నిర్వాహకులు శ్రీ రామారావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. శ్రీనివాసరెడ్డి వందన సమర్పణ చేశారు.

వృక్షాలనుండి ఇంధన శక్తి

న్యూఢిల్లీ, నవంబర్ 17

మన భూమండలంలో నున్న శిలాసదృశ ఇంధన నిల్వలు చాలా పరిమితమైనవి. వీటిని తిరిగి సంపాదించటానికి కొన్నికోట్లసంవత్సరాలుపడుతుంది. పూర్వాభివృద్ధి విషయాల అమెరికన్ సంఘం వారు ఇటీవల జరిపిన ఒక సమావేశంలో, ఈ నిల్వలను రక్షించుకోవడానికి శక్తి, ఇంధనం, పరిసర ప్రాంతాల సమస్యలు, వీటిని పరిష్కరించే ఇంటర్ టెక్నాలజీ కార్పొరేషన్‌ను సంస్థకు చెందిన డాక్టర్ క్లింటన్ కెంప్ ఒక పరిష్కార మార్గం సూచించారు.

బొగ్గు, పెట్రోలియం సహజ వాయువు వంటిశిలాసదృశ ఇంధనాలు కోట్ల కొలది సంవత్సరాల క్రితంఉండేవృక్షాలు పొదలు-వీటినుండి మనకు వచ్చినవే. ఆ చెట్లు, పొదలు కాలంలో భూమిపైన ప్రసరించిన సూర్య కిరణాల నుండి వచ్చిన శక్తిని తమలో భద్రపరచుకొన్నవి. వృక్షాలను, చెట్లను, పొదలను విస్తృతంగా పెంచి, శక్తివనాలు స్థాపించి, సౌరశక్తిని గ్రహించేలాగా చేసి తద్వారా ఆ శక్తిని మనం వినియోగించే రూపంలోనికి మార్చుకొనే త్వరిత పద్ధతిని డాక్టర్ కెంప్ ప్రతిపాదించారు. "శిల"సదృశ ఇంధనంతో సరితూగ గలిగే ఉష్ణోగ్రతలలో, నిలువచేసిన శక్తిని కావలసినప్పుడు విసర్జించగలవి చెట్లు మాత్రమే. కనుక చెట్లు సౌరశక్తిని నిల్వచేసి ఒకసారి వినియోగింపబడి విసర్జించబడే సౌరశక్తి సాధనాలుగా ఉపయోగపడతాయి అంటారు వీరు. వృక్ష పదార్థాలనుండి శక్తిని తీయడంఏమంత అసందర్భమైన సూచన కాదు. ఏమంటే క్రిందటి సంవత్సరమే పరమాణు శక్తికంటే హెచ్చు శక్తిని వన్య పదార్థాలనుండి అమెరికాలోనే ఉత్పత్తి చేశారు.

వన్య ఇంధనాలను అనేక విధాలుగా వినియోగింపవచ్చు. అనాదిగాచేస్తున్నట్లు కొలిమిలో ఆవిరినీ విద్యుచ్ఛక్తినీ ఉత్పత్తి చెయ్యడానికి మంటపెట్టవచ్చు. మోటారు వాహనాల ఇంధనంగా వాడడానికి మెథనాల్ వంటి వాయు రూపాలలోనికి మార్చవచ్చును. అటుపైన శాస్త్రజ్ఞులు క్రొత్త క్రొత్త ఆలోచనలను చేసి అత్యధిక శక్తిని ఇచ్చే మార్గాల కోసం అన్వేషణలను కొనసాగిస్తూనే ఉన్నారు. శక్తి వనాలవల్ల మరొక లాభం ఏమిటంటే బొగ్గు నూనె వాయువువలె కాక ఇది తరిగిపోతే మళ్లీమళ్లీ పెంచుకోవచ్చునని డాక్టర్ కెంప్ అంటున్నారు. ఎప్పుడు కావలిస్తే అప్పుడు మళ్లీ మొక్క పెంచుకోవచ్చును గాని బొగ్గు కావాలంటే రెండువందల మిలియన్ల సంవత్సరాలు నిరీక్షించాలి మరి, అంటారాయన.

ముఖాముఖి చర్చల ద్వారానే ఫరక్కా సమస్య పరిష్కారం సాధ్యం

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 17 (సమాచార్)

భారత, బంగ్లాదేశ్‌లకు సంబంధించిన ఉమ్మడి సమస్యలు ఈ రెండు దేశాలు ముఖాముఖి చర్చలద్వారా పరిష్కరించుకోవలసినదే తప్ప బంగ్లాదేశ్ చేస్తున్నట్లు అంతర్జాతీయంగా రచ్చకెక్కించడంవల్లగానీ రాజకీయాల మయం చేయడంవల్లగానీ ఈ సమస్యలు పరిష్కారంకావని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా నిన్న ఐక్యరాజ్యసమితి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక కమిటీ సమావేశంలోస్పష్టం చేశారు.

మూడవపక్షం ఎంత చిత్తశుద్ధిగలదయినా గంగాజలాలసమస్య సాంకేతిక పార్శ్వాన్ని, ఇతర అంశాలనూ విస్మరించి, ఇంద్రజాలం చేసి పరిష్కరించజాలదనీ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొనవలసి ఉంటుందనీ శ్రీ మెహతా అన్నారు.

బంగ్లాదేశ్ మార్షల్‌లా సహాయ పాలనాధికారి రియర్ అడ్మిరల్ ఎం. హెచ్. ఖాన్ సోమవారంనాడు ఫరక్కా సమస్యపై ప్రసంగిస్తూ భారత దేశంపై చేసిన ఆరోపణలు నిరాధారమయినవని శ్రీ మెహతా అన్నారు. భారత దేశం తన హద్దులను అతిక్రమించ లేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించిన తరువాత 1975 ఆగస్టులో అక్కడి ప్రభుత్వమూ ప్రభుత్వ విధానాలు మారే వరకు భారత-బంగ్లాదేశ్‌ల మధ్య ఇరుగు పొరుగు మైత్రి సంబంధాలు బాగా పెంపొందడమేగాక వివిధ ఒప్పందాల అమలుకై ఏర్పడిన ఉమ్మడి కమిషన్లు కూడా పనిలో మంచి ప్రగతిని సాధించిన విషయం శ్రీ మెహతా వివరించారు. 1975 ఆగస్టులో అక్కడ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఫరక్కా సమస్యను అంతర్జాతీయంగా రచ్చకెక్కించడం, రాజకీయాలతో కలుషితం చేయడం ప్రారంభమయిందని, దీనివల్ల రెండుదేశాల సమయమూ, శక్తి వృథా అవుతున్నవని ఆయన అన్నారు.

జర్నలిస్టులకు కొత్త స్కేళ్లకై విజ్ఞాపన

న్యూఢిల్లీ, నవంబర్ 17

జర్నలిస్టుల నేషనల్ యూనియన్, జాతీయ కార్యవర్గం రెండు రోజులపాటు ఇక్కడ సమావేశమై వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల బోర్డుచేత సిఫార్సు చేయించడానికి జర్నలిస్టుల కొత్త వేతనాల స్కేళ్ళను, అలవెన్సులను సిద్ధపరచినది. ఈ స్కేళ్ళను సూచించడానికి తగుకారణాలు పేర్కొంటు సమగ్రమైన నివేదికనుకూడా సిద్ధపరచినది.

జర్నలిస్టుల తాత్కాలిక సహాయంపై వేతనాల బోర్డుచేసిన సిఫార్సును ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరినది.

వాణిజ్యభూమి

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, నవంబర్ 17

బొంబాయి మార్కెట్లో నేడు వ్యాపారం ముగిసే సమయానికి వెండి ధర 1215 రూపాయలు బంగారం ధర 562 రూపాయలు ఉన్నది.

ఇతర ధరలు:

వేరుశనగలు	172-00
వేరుశనగ నూనె	64-00
అవిసెలు	150-00
అవిసె నూనె	61-50
ఆముదాలు	243-00
ఆముదం	62-50
కొబ్బరినూనె	135-00
చక్కెర	480-00

హైదరాబాద్ మార్కెట్ నూనెగింజల ధరలు

హైదరాబాద్, నవంబర్ 17

హైదరాబాద్ మార్కెట్ నూనెగింజల ధరలు:

ఆముదాలు	240-00
ఆముదం	55-50
ఆముదపుపిండి	38-00
వేరుశెనగలు	255-00
వేరుశెనగ నూనె	66-00
వేరుశెనగపిట్టు	80-00

మరణ దండన తగ్గింపుపై పునఃపరిశీలనకు ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

అమాయకులైన గ్రామస్థులను హత్య చేశారన్న నేరంపై ఇద్దరు నక్సలైట్లకు సెషన్స్‌జడ్జి విధించిన మరణదండనను యావజ్జీవ కారాగారవాస శిక్షగా మారుస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చినతీర్పుపైరాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అపీలును సుప్రీం కోర్టు ఆమోదించినది.

మరణదండనను తగ్గించడానికి హైకోర్టు పేర్కొన్న కారణాలు చట్టప్రకారం తగిన కారణాలుకావని సుప్రీంకోర్టు అభిప్రాయపడినది. ఈ కేసు మళ్ళీ పరిశీలించి కేసు విచారించి కోర్టు విధించిన తీర్పును మార్చడానికి చట్ట సమ్మతమైన కారణాలేవైనా ఉన్నాయా చూచి తగు విధంగా తీర్పు చెప్పాలని హైకోర్టును ఆదేశించినది. ఈ విషయంలో సుప్రీం కోర్టు కిష్టాగౌడ్ కేసులో తొలుత ఇచ్చిన తీర్పును ప్రస్తావించినది. హత్య వెనుక ఉద్దేశ్యమేదైనా హత్య హత్యేనని ఆ తీర్పులో స్పష్టం చేసింది.

ప్రస్తుత కేసులోశిక్ష తగ్గించినప్పుడు హైకోర్టు నిందితులు స్వలాభం కోసంకాని వ్యక్తిగత ద్వేషం వల్లకాని ఈ హత్యలు చేయలేదు గనుక, తాము నమ్మిన విశ్వాసాల కోసం చేశారు, గనుక మరణదండన విధించడం తగదని, జన్మఖైదు శిక్ష చాలునని అభిప్రాయపడింది.

స్పెషల్ ఆఫీసర్ పదవీకాలం పొడిగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలపరిమితిని 1977 సెప్టెంబర్ 30 వరకు పొడిగించుతూ జారీచేసిన ఆర్డినెన్సు బిల్లును నేడు విధాన సభ ఆమోదించింది.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ పల్లా సుబ్బారాయుడు ఈ బిల్లును ప్రతిపాదిస్తూ కార్పొరేషన్ ఎన్నికలను వాయిదా వేసినందున స్పెషల్ ఆఫీసర్ పదవీకాల పరిమితిని 1977 సెప్టెంబర్ ఆఖరువరకు పొడిగించాల్సిన ఆవశ్యకత ఏర్పడినదని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా మున్సిపాలిటీల స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలపరిమితిని ఈ విధంగానే పొడిగించామన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిపించాలన్న ప్రతిపక్షాల వాదనను ప్రస్తావిస్తూ వీలయినంత త్వరగా ఎన్నికలు జరపడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీల ఎన్నికల్ని మరో ఏడు వాయిదావేస్తూ జారీచేసిన ఆర్డినెన్సు స్థానే మరో బిల్లునుకూడా విధానసభ నేడు ఆమోదించింది.

జనవాక్యం

గోరంట్యాల చెరువు గండి పూడ్చాలి

ఆర్యా,

సిరిసిల్ల తాలూకా గోరంట్యాల గ్రామంలోని చెరువుకు పదేళ్ళ క్రితం గండి పడింది. దానిని ఇంతవరకూ పూడ్చలేదు. మా పొలాలకు వేరే నీటి ఆధారాలు లేవు. ఈ సంవత్సరం వర్షాలు లేక పైరులన్నీ ఎండిపోతున్నాయి. గోరంట్యాల చెరువు గండి పూడ్చే ఏర్పాటు చేయాలి. పంటలు దెబ్బతిన్నాయి కనుక, రైతులకు ఈ నిర్మాణ కార్యక్రమంలో ఉపాధి కల్పించాలని కోరుతున్నాను.

టి. తిరుపతి
గోరంట్యాల

లోకల్ రైళ్ళ బోగీలు పెంచాలి

ఆర్యా,

ఉదయం ఆఫీసులకు, కాలేజీలకు వెళ్ళే వేళలలో సాయంత్రం తిరిగివచ్చే వేళలలో లోకల్ రైళ్ళు క్రిక్కిరిసి ఉంటాయి. ఆ సమయాలలో లోకల్ రైళ్ళ బోగీల సంఖ్యను పెంచి ప్రయాణీకులకు సౌకర్యం కలిగించాలి.

యం. రాధాకృష్ణ
రామ్‌నగర్.

జగిత్యాలలో టైపు పరీక్షలు నిర్వహించాలి

ఆర్యా,

జగిత్యాలలో టైపు నేర్చుకొనే విద్యార్థులు చాలామంది ఉన్నారు. మా పరీక్షా కేంద్రం కరీంనగర్ ఇక్కడి నుంచి కరీంనగర్ వెళ్ళి పరీక్షలకు హాజరవటమంటే మాటలతో పనికాదు. పేద విద్యార్థులు తట్టుకోలేక పోతున్నారు. జగిత్యాలలోనే పరీక్షలు నిర్వహిస్తే ధర్మపురి, సిరిసిల్ల, కోరుట్ల, మెట్టుపల్లి మొదలైన ఊళ్ళ విద్యార్థులకు కూడా సౌకర్యంగా ఉంటుంది కనుక వచ్చేసారి నుండి జగిత్యాలలో కూడా టైపు పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నాను.

గజ్జెల నరహరి.
జగిత్యాల.

లేఖలలో అంశాలు

సదాశివపేటలో కూరగాయల మార్కెట్ నిర్మించాలి. ఉల్లిగడ్డ బసవరాజ్, సదాశివపేట.

జగిత్యాల నుండి అల్లీపురం మీదుగా రాయికల్‌కు బస్సులు నడపాలి. ఎ. సత్తెయ్య జగిత్యాల.

కోరుట్ల జూనియర్ కాలేజీలో లెక్కల లెక్చరర్ బదిలీ అయి మూడు నెలలయింది. వెంటనే ఇంకొకరిని నియమించాలి. చింత కింది కృష్ణప్రసాద్, కోరుట్ల.

జగిత్యాల తాలూకా రాయికల్ స్టేషన్‌లో చక్కెర విక్రయించాలి, తుమ్మల ప్రతాపరెడ్డి, రాయికల్.

మెదక్‌లోని పార్కు నిర్మాణం పూర్తి చేయాలి. కే. విశ్వాసరావు, మెదక్.

జగిత్యాలలో బస్సుడిపో ఏర్పాటుచేయాలి. వనమాల ఈశ్వరయ్య, జగిత్యాల.

క్రీడాభూమి

ఢిల్లీలో 19న మహిళల క్రీడోత్సవాలు

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

ఇక్కడి నేషనల్ స్టేడియంలో ఈ నెల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదినం అయిన 19 వ తేదీన జాతీయ మహిళల క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

దేశం నలుమూలల నుండి మొత్తం రెండు వేల మందికి పైగా మహిళలు ఈ పోటీలలో పాల్గొంటారు. ఐదు రోజుల పాటు పోటీలు జరుగుతాయి.

అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, జిమ్నాస్టిక్స్, హాకీ, కబడీ, ఖోఖో లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ పోటీలు జరుగుతాయి. విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ అరవింద్‌నేతమ్ విలేకరులకు నేడీ సంగతులు తెలియ చేశారు.

పాటియాలాలోని నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా శిక్షణ సంస్థకు చెందిన అష్టతుల 90 మంది శిక్షకులను పోటీల అంపైర్లుగా ఎంపిక చేశారు.

నేడు ఓ. కే. డింగి రిగెట్టా పోటీలు

హైదరాబాద్, నవంబర్ 17 (సమాచార్)

హుస్సేన్‌సాగర్‌లో అఖిల భారత ఓ.కె. డింగీ రిగెట్టా పోటీలకు వైస్ అడ్మిరల్ ఏ. డి. కటారి రేపు ప్రారంభోత్సవం చేస్తారు. పోటీలో మొత్తం 12 పడవలు పాల్గొంటాయి. అగిన పడవలు లేకపోవడం చేత పన్నెండింటిని ఎంపిక చేసి పోటీలకు పంపుతున్నారు. ఈ నెల 22 వ తేదీన ఆసియా దక్షిణాసియా రెగెట్టా పోటీలు ఈ నెల 22 వ తేదీన ప్రారంభమౌతాయి. పర్యాటక శాఖ మంత్రి శ్రీ సి. హెచ్. దేవానందరావు ప్రారంభోత్సవం చేశారు. ఏడు రోజులపాటు జరిగే ఈ పోటీలో ఇండియా, శ్రీ లంక, పాకిస్తాన్ పాల్గొంటాయి. పాకిస్తాన్ పాల్గొనేదీ లేనిదీ ఇంకా ఖరారు కాలేదు.

వ్యవసాయవిశ్వవిద్యాలయం గెలుపు

హుస్సేన్ సాగర్‌లో నిన్న జరిగిన ఎన్.ఎన్.ఎస్. యూత్ రెగెట్టా పోటీలో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంవిన్నర్‌గానూ, నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలోనూ నిలిచాయి. వైస్ ఛాన్సలర్ శ్రీ ఎమ్.వి. రాజగోపాల్ సభకు అధ్యక్షత వహించారు. బహుమతులుకూడా పంచారు.

కుస్తీ పోటీల ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 17

రాష్ట్రావతరణ ద్వితీయార్థి ఉత్సవాలలో భాగంగా నిన్న, నేడు లాల్‌బహదూర్ స్టేడియంలోని ప్రాంతీయ కుస్తీశిక్షణా కేంద్రంలో జరిగిన కుస్తీపోటీల ఫలితాలు:-

48కే.జీ. పోటీలలో ఆలియా హైస్కూల్‌కు చెందిన అబ్దుల్లాటిన్ జమల్ ప్రథమస్థానం లోనూ, జబర్ బిన్ జమల్ ద్వితీయ స్థానంలోనూ నిలిచారు. 44 కే.జీ.పోటీలలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన టి. బాలకిషన్ సింగ్ ప్రథమస్థానం చేజిక్కించుకోగా, మహమ్మద్ అసాదుల్లాఖాన్ ద్వితీయస్థానంలో నిలిచారు. 40 కే. జీ. పోటీలలో ఆసిఫ్‌నగర్ హైస్కూల్‌కు చెందిన నర్సింగరావు ప్రథమ స్థానంలోనూ, నాంపల్లి గాంధీభవన్ హైస్కూల్‌కు చెందిన కె. గజేంద్రరావు ద్వితీయస్థానంలోనూ నిలిచారు. రాష్ట్ర దేహదారుఢ్య కుస్తీ సంఘం ఈ పోటీలను నిర్వహించినది.

శరీర సౌష్టవ పోటీలు

నిన్న సుల్తాన్ బజార్‌లోని శ్రీ హనుమాన్ వ్యాయామశాలలో సాయంత్రం ఐదు గంటలకు శరీర సౌష్టవ పోటీలు నిర్వహించారు. 18 సంవత్సరాలలోపు వారికి నిర్వహించిన పోటీలలో సి. ప్రభాకర్ ప్రథమ స్థానంలోనూ, పి. ప్రకాశ్ ద్వితీయ స్థానంలోనూ, రాంరాజ్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. తెలంగాణా శరీర సౌష్టవసంఘం పోటీలను నిర్వహించినది.

రోవర్స్‌కప్ పోటీలో బ్యాంక్ ఆఫ్ బరోడా గెలుపు

బొంబాయి, నవంబర్ 17 (సమాచార్)

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్‌పోటీలో బొంబాయి బ్యాంక్ ఆఫ్ బరోడా జట్టు ఔరంగాబాద్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టుపై 2-0 తో గెలుపొంది పోటీల రెండవరౌండు ఆటలో ప్రవేశించినది.

కాన్పూరు టెస్ట్ నేడు ప్రారంభం

కాన్పూరు, నవంబర్ 17 (సమాచార్)

న్యూజిలాండ్, భారత జట్ల మధ్య రేపు ఇక్కడ ప్రారంభమయ్యే రెండవ క్రికెట్ టెస్ట్‌లో పాల్గొనే భారత జట్టులో మదన్ లాల్‌కు బదులుగా ఆల్‌రౌండర్ కర్సన్ గావ్రీని చేర్చుకొన్నారు. మదన్‌లాల్‌ను జట్టు నుండి ఉపసంహరించినట్లు భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డ్ అధ్యక్షులు శ్రీ రామ్ ప్రకాశ్ మెహ్రా ప్రకటించారు.

రేపు కాన్పూర్‌లో సన్నటి జల్లులు పడవచ్చునని వాతావరణ పరిశోధనా కార్యాలయం వారు తెలియ చేశారు.

ఉప్పల్‌లో 80 మందికి కండ్లజోళ్ళ పంపిణీ

హైదరాబాదు, నవంబర్ 17 (సమాచార్)

తూర్పు హైదరాబాద్ లయన్స్ క్లబ్ రాష్ట్ర హోమియో వైద్యుల మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఉప్పల్ గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య, నేత్ర చికిత్సా శిబిరంలో నిన్న ఎనభై మంది పేదవారికి ఉచితంగా కండ్లజోళ్ళు పంచి పెట్టారు. గతనెల 31వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ఐదు వందలమంది రోగులను పరీక్షించి తగిన వైద్య సహాయం చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. నరసింగరావు ఈ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. తూర్పు హైదరాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ ధన్‌జీ సాల్లా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నేత్ర చికిత్స నిపుణుడు డాక్టర్ ఎ. రామచంద్రన్, డాక్టర్ ఎస్. రామయ్య, డాక్టర్ వి. నాగభూషణం ఈ శిబిరంలో పాల్గొన్నారు.

నగరంలో నేడు

సాయంత్రం 5-30 గంటలకు హిమాయత్ నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ సప్తాహం సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రంథ ప్రదర్శనను శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ ముకురాల రామారెడ్డి శ్రీమతి పులిగడ్డ విజయలక్ష్మి శ్రీ కె. రామారావు ఉపన్యసిస్తారు.

సాయంత్ర 5-30 గంటలకు ఏ. జి. ఆఫీసు డిప్లాక్‌లో సాహిత్యంలో ఆధునిక ధోరణులు అనే అంశం గురించి శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ ప్రసంగిస్తారు. సమాచార పౌర సంబంధాల శాఖల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్. గోపాలశాస్త్రి శ్రీ చటోపాధ్యాయ రచనల గురించి ప్రసంగిస్తారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఓ. పుల్లారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు. ఏ. జి. ఆఫీసు తెలుగు సాహితీ సమితి రంజని వారు ఈ సభకు ఆధ్వర్యం వహిస్తున్నారు.

సాయంత్రం ఆరు గంటలకు కళాభవన్‌లో అఖిలభారత జానపద కళల ఉత్సవ కమిటీ కార్యాలయానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహిస్తారు.

సాగర్ ప్రాంతంలో స్వల్పకాలిక వరి పైర్లు వేయాలని సూచన

మిర్యాలగూడ, నవంబర్ 17

నాగార్జునసాగర్ ఆయకట్టులో ఈ సంవత్సరం రెండవ పంటకు మొదట అనుకున్న దానికంటె తక్కువ భూమికి నీరు ఇవ్వదలచినట్లు వచ్చిన వార్తల పట్ల రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

సాగర్ ఆయకట్టులో ఈ ఏడాది రెండవ పంటకు 72వ మైలు రాయివరకు దాదాపు రెండు లక్షల ఎకరాలకు నీటిని సరఫరాచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది మార్చి నెలాఖరులోగా కోతకు రాగల వరి రకాలను రెండవపంట కాలంలో నాటాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. అయితే ఆ తరువాత వ్యవసాయ శాఖమంత్రి వచ్చినప్పుడు ప్రాజెక్టు అధికారులు రిజర్వాయర్‌లో తగినంత నీరు లేదని తెలియజేశారు. ఈ కారణంగా 40వ మైలురాయి వరకు మాత్రమే ... అంటే 1.04.187 ఎకరాలకు మాత్రమే నీరు సరఫరా చేయడం జరుగుతుందని ప్రకటన వచ్చింది. ఇంతలో ఆశతో నార్లు సన్నాహాలు చేసుకుంటున్న రైతులకు ఈ వార్త ఆందోళన కలిగించింది.

నవంబర్ ఆరవ తేదీనాటికి రిజర్వాయర్‌లో 512.8 అడుగుల నీటిమట్టం ఉన్నట్టు వార్తలు వచ్చాయి గత ఏడాది నవంబర్‌లో 515 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు రెండు లక్షల 8వేల ఎకరాలపైని పైరుకు నీరు లభించింది. ఈ సంవత్సరం రెండవ పంటకు సరిగా నీరు అందకపోతే 17కోట్ల రూపాయల విలువైన పంట దెబ్బతింటుందని రైతులు కలవరపడుతున్నారు. రైతులతో పాటు ఎరువుల వ్యాపారులు, రైస్‌మిల్లు యజమానులుకూడా ఈ సమస్యపట్ల ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

ఈ పరిస్థితిలో "తెల్లహంస" వంటి స్వల్పకాలిక వరిపైర్లను సేద్యంచేసి నీరు సద్దుబాటు చేయవచ్చునని అనుభవజ్ఞులైన రైతులు సూచిస్తున్నారు.

ఒకే రాష్ట్రంలో గోధుమ రవాణాపై ఆంక్షలు రద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

ఒకే రాష్ట్రంలోపల ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి గోధుమల రవాణాపై విధించిన ఆంక్షలను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గోధుమల రవాణాపై విధించిన ఆంక్షలు మాత్రం మామూలుగానే కొనసాగుతాయని ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నిర్ణయం మేరకు ఒకే రాష్ట్రంలో గోధుమపిండి, రవ్వ మొదలైన అన్ని గోధుమ ఉత్పత్తులను స్వేచ్ఛగా రవాణా చేసుకోవడానికి వీలు కలుగుతుంది.

మొజాంబిక్‌కు టాంజానియా సైనికులు

జొహాన్స్‌బర్గ్, నవంబర్ 17

రొడీషియా దళాలతో పోరాటం సాగించడానికి గాను టాంజానియా రెండు బెటాలియన్ల సైనికులను మొజాంబిక్‌కు పంపినట్టు మపుటో రేడియో గత రాత్రి వెల్లడించింది.

బస్సు ప్రయాణీకులకు సౌకర్యాలు పెంచాలని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, నవంబర్ 17

ప్రయాణీకులకు మరిన్ని సౌకర్యాలను వసతులను కల్పించడం కోసం రోడ్డు రవాణా సంస్థ వారు సమిష్టి వంతుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సూచించారు.

రాష్ట్ర అవతరణోత్సవాల సందర్భంగా నిన్న గౌలిగూడ బస్ డిపో వద్ద ఆర్.టి.సి. వారు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై సూచన చేశారు.

ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడానికై స్థానికంగా మరింత ప్రజా ప్రతినిధులతో సలహాసంప్రదింపుల సంఘాలను ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించాలని కూడా ఆయన సూచించారు.

అంతకుముందు బస్సులతో పెద్ద ఊరేగింపు జరిగింది. సభకు సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. నర్సింగరావు అధ్యక్షత వహించారు.

రవాణా మంత్రి శ్రీ పి.రోజు ... సంస్థ సాధించిన ప్రగతిని తెలిపారు.

తొలుత సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకర్‌రావు స్వాగతం పలికారు. జాయింటు జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎ. అనంత వందన సమర్పణ చేశారు.

సమావేశంలో విధాన సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి అతిథిగా పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కూడా మాట్లాడారు.

త్వరలో సుబ్బులక్ష్మి సుప్రభాతాల రికార్డుల విడుదల

మద్రాసు, నవంబర్ 17 (సమాచార్)

ఆన కోకిలకంఠంతో వెన్నో సుప్రభాతాలు రికార్డుచేసిన ప్రఖ్యాత గాయని శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి త్వరలో కాశీవిశ్వనాథ సుప్రభాతాన్ని, రామేశ్వరం రామ సుప్రభాతాన్ని రికార్డు చేస్తుంది.

ఈ రెండూ ఒకరికార్డులో రెండువైపులా ఉంటాయి. కంచి 23 ... వెంకటేశ్వర పీఠాధిపతి ... రాశీ, రామేశ్వరం, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్‌లలో విడుదల చేస్తారు.

కాశీవిశ్వనాథ సుప్రభాత సంకలనం ప్రాతినిధ్యం వహించి ఉత్తరప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షుడు ఠాకూర్ జయదేవ్‌సింగ్ నాయకత్వంలో ఇద్దరికి వచ్చిన బృందం నిన్న శ్రీ సదాశివం, శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి పాల్గొంటారు. వేదఘోషతో స్వాగతం పలికారు.

గవర్నర్ శ్రీ సుఖాడియా, తదితర ప్రముఖులు ఈ సన్మానసభకు హాజరయ్యారు.

ఎయిర్ బస్‌లో గౌహతికి కాంగ్రెస్ డెలిగేట్ల రవాణా

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

గౌహతిలో జరిగే కాంగ్రెస్ మహాసభకు హాజరయ్యే ప్రముఖుల కోసం ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థవారు కొత్త ఎయిర్‌బస్‌ను ఢిల్లీనుంచి కలకత్తా మధ్య నడుపుతారు.

నిజానికి ఈ ఎయిర్ బస్‌ను డిసెంబర్ మొదటి తేదీ నుండి నడపాలని ఎయిర్ లైన్స్ అనుకొన్నది. అయితే కాంగ్రెస్ సభలకు వెళ్లదలచిన ప్రతినిధులకు సౌకర్యం కల్పించేందుకు ముందుగానే ఈ సర్వీసును ప్రారంభిస్తున్నారు. ఈ ఎయిర్ బస్‌లో 238 మంది ప్రయాణం చేయవచ్చును.

ఈ ఎయిర్ బస్‌లో నేను కొలంబియా ... ప్రయాణంలో ... ఇచ్చారు.

బ్రహ్మవిద్యా ప్రవచనం

సికింద్రాబాద్, నవంబర్ 17

సికింద్రాబాద్‌లోని గీతాభవనంలో గీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వాస్తవ్యులు, స్వరాజ్య ప్రచారకులు శ్రీ అవ్వారు అన్నయ్య శ్రేష్ఠి ఈనెల 21వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటలనుండి రాత్రి ఎనిమిది గంటలవరకు "బ్రహ్మవిద్య" ప్రవచనం చేస్తారు.

కావలెను

టరిన్ మాటింగులు, టరిన్/ఫ్రాల్, ఆఫ్‌సెంటర్ కాస్టింగులు, షర్టింగులు [illegible] స్టాబ్లిష్ అయిన ఏజంట్లు కావలెను. అనుభవం ఉన్నవారు మాత్రమే పదిరోజులలోగా దరఖాస్తులు పంపవలెను.

షెల్లత ఉలెన్స్ ప్రైవేట్ లిమిటెడ్
జి. టి. రోడ్, [illegible]

మీ స్వంత నీటి సరఫరా యూనిట్ ఉండడము ఉత్తమం!

మునిసిపాలిటితో పనే లేదు.

దిన దినానికి నీళ్ళు దొరకడం కష్టమయిపోతుంది మునిసిపాలిటీ వారిని నిందించి లాభము లేదు. వాస్ప్ డీప్‌వెల్ షాలోవెల్ పంపులు బోరింగ్ ట్యూబ్ లేక మామూలుగ తెరచియున్న బావులలో అమర్చుకోండి. మా ఆటోమాటిక్ సిస్టమ్ ద్వారా మంచి ప్రెషర్ క్రింద 24 గంటలు మీకు చల్లని శుద్ధమైన నీళ్ళు లభిస్తాయి. ఇంటిపైన టాంకు అవసరము లేదు.
180 అడుగుల లోతునుండి 120 అడుగుల ఎత్తువరకు మీరు నీళ్ళు పైకి తేగలరు
నీళ్ళు జీవనావసరములలో ఒకటి.
ఆనందమయ జీవితానికి సమృద్ధిగ నీళ్ళు మీకు ఎళ్ళ యుంగ దొరక గలవని మేము హామీ ఇస్తాము!
మీ నీళ్ళ వసతుల్నన్ని మాతో చెప్పండి



వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై. లి.

Dattaram 131-B

పోస్టుబాక్స్ నెం: 1714, 7-2-200/1, మినిస్టర్ రోడ్, సికింద్రాబాద్-500003, ఆం. ప్ర. ఫోన్: 78889

చర్మ వ్యాధులకు



మెడిమిక్స్ ఆయుర్వేద టాయిలెట్ సబ్బు

- తామర
- చెమటకాయలు
- శిల
- మొటిమలు
- పుంగలిగజ్జి
- తెల్లపొడ
- దాకలిగజ్జి
- నల్లపొడ

మెడిమిక్స్ ఆకర్షణీయమైన టాయిలెట్ సబ్బు కూడా చర్మమును ... సౌందర్యవంతముచేయును.

SUBHODAYA

CHOLAYIL PHARMACEUTICALS
ALAYAKARA STREET, MADRAS-600 023

ప్రభాకర్ ఏజెన్సీస్
బ్రాహ్మణవీధి, విజయవాడ-1
ఫోను నెం. 74626

ఊరూరా బాలల దినోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 17

బాలల దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం బాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన సభకు చిరంజీవి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కుమారి పద్మజ వక్తృత్వ పోటీల నిర్ణాయకురాలిగా వ్యవహరించింది. నెహ్రూ గురించి కుమారి సరస్వతి, మాస్టర్ జగ్జీవన్‌రామ్ పాటలు పాడారు. మాస్టర్ శ్రీనివాస్ వందన సమర్పణతో సభ ముగిసింది.

వరంగల్

హైదరాబాదు స్టేటు బ్యాంకు యూనివర్సిటీ శాఖలో ఖాతాలు ప్రారంభించిన 90 మంది పిల్లలకు కాకతీయ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకటరామయ్య బాలల దినోత్సవ సందర్భంగా జరిగిన ఒక సభలో పాస్‌బుక్‌లు పంచిపెట్టారు. తొలుత బ్యాంకు మేనేజర్ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. బ్యాంకు ఉద్యోగి శ్రీ పి. లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

ఆర్మూరు ఇందూరు భారతి

ఆర్మూరు తెలుగు రచయితల సమాఖ్య ఇందూరు భారతి బాలల దినోత్సవం నాడు బాలల సాహిత్యంపై ప్రత్యేక గోష్టి నిర్వహించింది. విద్యాశాఖ విస్తరణ వ్యవహారాల అధికారి శ్రీ టి. జగన్మోహనరావు అధ్యక్షత వహించారు. తెలుగులో బాలల సాహిత్యం బాగా వికసించలేదనీ, పిల్లల పాఠ్యపుస్తకాలలో పాతకాలపు సుమతీశతక పద్యాలను మాత్రమే కాక, పిల్లలు లయబద్ధంగా గొంతెత్తి హాయిగాపాడుకొనటానికి అనువుగా ఉండే గేయాలను కూడా ఎక్కువగా చేర్చాలని ఆయన అన్నారు. ఇంకా పెక్కు మంది ప్రసంగించారు. శ్రీ కె. ప్రదీప్ కుమార్ వందన సమర్పణచేశారు.

మక్తల్

బాలల దినోత్సవ సందర్భంగా 129 మంది విద్యార్థులు హైదరాబాదు స్టేటు బ్యాంక్ మక్తల్ శాఖలో ఖాతాలు ప్రారంభించారు. బ్యాంకు మేనేజర్ శ్రీ పి. శివశంకరశర్మ ఇతర టీచర్ల కృషి ఫలితంగా ఈ విద్యార్థులు 700 రూపాయలు జమ చేశారు.

సిద్దిపేట

బాలల దినోత్సవ సందర్భంగా సిద్దిపేట లలితకళా సమితి చిత్రకళలో పోటీలు నిర్వహించింది. ఆరు నుండి 16 సంవత్సరాల మధ్య వయసుగల 189 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. వీరిలో 88 మంది బహుమతులు గెలుచుకున్నారు. సిద్దిపేట పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సోహన్‌లాల్ బజ్వా బహుమతి ప్రదానం చేసారు.

సిద్దిపేట ఠిటిల్‌ఫ్లవర్ ఇంగ్లీషుమీడియం స్కూలులో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు.

నుసుమ్ముత్ర

బాలల దినోత్సవ సందర్భంగా మక్తల్ తాలూకా గుస్సుమ్ముత్ర గ్రామంలో బాలబాలికలకు యువజనులకు ఆటలపోటీలు నిర్వహించారు.

కామారెడ్డి

బాలల దినోత్సవం నాడు కామారెడ్డి గంజ్ నూతన ప్రాథమికోన్నతపాఠశాలలో తరగతిగదుల నిర్మాణానికి విద్యార్థి సంఘం పరిరక్షకుల అధ్యక్షుడు శ్రీ గౌరి అంజనేయులు శంకుస్థాపన చేశారు. మంచినీటి బావి త్రవ్వకానికి విద్యాకమిటీ అధ్యక్షుడు శ్రీ చీల రాజయ్య శంకుస్థాపన చేశారు. శ్రమదానంతో పాఠశాల మైదాన చదును చేసే కార్యక్రమాన్ని శ్రీలాలిశెట్టిరాములు ప్రారంభించారు.

మెట్టుపల్లి

బాలల దినోత్సవ సందర్భంగా మెట్టుపల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులు పంచిపెట్టారు. నాటి సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

మెదక్

మెదక్ సదాశివపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవంనాడు వక్తృత్వపోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు.

కొడంగల్

హైదరాబాదు స్టేటుబ్యాంకు కొడంగల్ శాఖ ఆదివారంనాడు శాసన సభ్యుడు శ్రీ ఎస్. వెంకటయ్య అధ్యక్షతన బాలల దినోత్సవం జరుపుకుంది. కొడంగల్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రాజేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత బ్యాంకు మేనేజర్ శ్రీ పి. వెంకటేశ్వర్లు స్వాగతం పలుకుతూ తమ బ్యాంకులో 109మంది విద్యార్థులు ఖాతాలు ప్రారంభించారని చెప్పారు. అనంతరం శ్రీ వి. రాజేశ్వర్ విద్యార్థులకు పాస్‌బుక్‌లు మిఠాయిలు పంచిపెట్టారు.

మంచిర్యాల

బాలల దినోత్సవంనాడు మంచిర్యాల హరిజన బాలికా సదనంలోని బాలలకు సాంస్కృతిక, సాహితీపోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు.

ఆనందబాగ్

మల్కాజిగిరి ఆనందబాగ్‌లో విధానసభ సభ్యుడు శ్రీ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిన్న బాలల దినోత్సవం వైభవంగా జరిగింది.

పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నెహ్రూ జూలాజికల్ పార్కు

బాలల దినోత్సవంనాడు నెహ్రూ జూలాజికల్ పార్కులో 12సంవత్సరాలలోపు వయసుగల పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పించారు. 60వేల మంది బాలలు, 11వేల మంది పెద్దలు పార్కును సందర్శించారు.

సంజీవరెడ్డినగర్

సంజీవరెడ్డినగర్ యువజన కాంగ్రెసు బాలల దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించింది. విజేతలకు శాసన సభ్యుడు శ్రీ నాగం కృష్ణారావు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ జి. ఎస్. వసంత్ కుమార్ అధ్యక్షత వహించారు. శ్రీ యాదగిరిచారి అతిథిగా పాల్గొన్నారు. పథానంతరం శ్రీ వి. ప్రేమవిద్యాకర్, శ్రీ జి. తిరుమలరావుల ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది.

మీ పాపాయికి బుద్ధి చెప్పినట్లే ఆ జలుబుకూ స్వస్తి చెప్పండి. మందలించండి, ముద్దుచేయండి.

రబెక్స్

అంతా మీ ధోరణిగలదే! జలుబుపై ఓ దెబ్బవేసి ముద్దుగా దూరంచేస్తుంది. ఆపైన మీ పాపాయికి ఉపశమనం, హాయి...

రబెక్స్‌లోని జలుబు నుండి ఉపశమనాన్ని కలిగించే విశ్వసనీయమైన ఔషధాలు (యూకలిప్టస్, మెంథాల్, కర్పూరం, టర్పెంటైన్, ... ఆయిల్), మీరు అతని ముక్కుపైన, గొంతుపైన రాసినప్పుడు వేడి సెగతో పాటు ఉపశమనాన్ని కలిగిస్తాయి. రబెక్స్ వాసనలోనే ముక్కు దిబ్బడను, ఛాతీలో ... పోగొట్టి ... రబెక్స్ ...

రబెక్స్

ముక్కుదిబ్బడ, ఆయాసం పోవడంగానీ లేకుండా జలుబుల నుండి ఉపశమనాన్ని కలిగించే శక్తివంతమైన ఔషధము.
విక్స్ వేపరబ్ వంటి ఉపయోగకరమైన ఔషధములను తయారుచేసే (Hindustan) ఆర్.సి.ఐ ఉత్పత్తి.

నిజామాబాద్ మురికిపేటలలో పౌర సౌకర్యాల కల్పనకు 7 లక్షలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, నవంబర్ 17

నిజామాబాద్‌లోని మురికివాడలలో ఒకటైన సంజీవనగర్‌వద్ద పంభైవేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న చిన్న వంతెనకు, 27,600 రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్డుకు జిల్లాకలెక్టర్ శ్రీ టి. వి. ఆనందకుమార్ నిన్న శంకుస్థాపన చేశారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. కృష్ణస్వామి మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం వలన హమాల్‌వాడి మరియు నామ్‌దేవ్ వాడ వరకు ముఖ్యమైన రహదారి సౌకర్యం ఏర్పడగలదని తెలియచేశారు. దీనివలన పంజీవనగర్ వెళ్ళడానికి కూడా రోడ్డు ఏర్పడగలదని ఆయన తెలియచేశారు మురికివాడలలో బాలావరకు మంచినీటి ఎద్దడిని తీర్చడానికై 48 వేల రూపాయల ఖర్చుతో పెద్ద గొట్టాలువేసి నల్లాలు ఏర్పాటు చేస్తారని ఆయన తెలియచేశారు. నిజామాబాద్ మునిసిపల్ ప్రాంతంలో ఉన్న 21 మురికివాడలలో రోడ్ల నిర్మాణానికి, నల్లాలు ఏర్పాటు చేయడానికి, వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి తదితర పౌర సౌకర్యాలు కల్పించడానికి పురపాలక సంఘం ప్రాధాన్యత వహిస్తుంది.

ఈ సంవత్సరం మురికి వాడలలో పౌర సౌకర్యాలు కల్పించడానికి ఏడు లక్షల పదిహేను వేల రూపాయలు ఖర్చుపెట్టారు.

సంజీవనగర్‌లో ఇటీవల పౌష్టికాహార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆనంద కుమార్ ప్రారంభోత్సవం చేశారు.

స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. కృష్ణస్వామి మాట్లాడుతూ త్వరలోనే ఇతర ప్రాంతాలలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దీని వలన ఆరువేల మంది పిల్లలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలియచేశారు. ముప్పై పౌష్టికాహార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు, పౌష్టికాహారాన్ని పంచిపెట్టారు.

చెరకు క్రషింగ్ సీజన్ ప్రారంభం

సారంగపూర్‌లోని నిజామాబాద్ సహకార చక్కెరఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ సీజన్ ఇటీవల ప్రారంభమయినది. జిల్లా కలెక్టర్ శ్రీ టి. వి. ఆనందకుమార్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాల్‌రెడ్డి శాసనసభ్యుడు డాక్టర్ వి. చక్రధరరావు ప్రత్యేకులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఫ్యాక్టరీ పర్సన్ ఇన్‌ఛార్జి, సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ వి. సత్యనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. క్రషింగ్ పథకాన్ని ఆయన వివరించారు. అనంతరం ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఈ ఫ్యాక్టరీలో చాలాకాలంగా పని చేస్తున్న ఉద్యోగిని, చాలాకాలంగా చెరకు సరఫరా చేస్తున్న వ్యవసాయదారునికి ఫ్యాక్టరీ కార్మి[illegible] కుతిక ఉడిటిరి ... ఉత్పత్తి చెయలు మాతప వస్త్రాలు బహూకరించి సన్మానం చేశారు.

మంచిర్యాల యువజన కాంగ్రెస్

మంచిర్యాల, నవంబర్ 17

మంచిర్యాలపట్టణ యువజన కాంగ్రెస్ కార్యాలయానికి రెవిన్యూశాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ముఖ్యఅతిథిగా వచ్చారు. స్థానిక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. వరేందర్ అతిథులకు స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. అర్జునరావు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మధుసూదనరెడ్డి ప్రత్యేకులు ఉపన్యసించారు.



విరహంలో ప్రేయసి పెట్టుకున్న నైరాశ్యపు కాటుక
రావూలయుప్పు పడిపోయిన గోడపైన
మసిబొగ్గుతో గీసుకున్న అనామకుడి పేరు
ఒరుసుకుంటూ పారే గోదావరి కోసే పాపికొండలు
కీకారణ్యంలో పాంథుడి ముఖంలో భయం
శ్రామికుడి స్వేదంతో గనుల్లోంచి
బయటకొచ్చిన సింగరేణి బొగ్గు
దేశాన్ని సస్యశ్యామలం చేసే నల్లరేగడి భూములు
మాంగళ్యం పలుకుతూ మిలమిలా మెరిసే
వధువు మెడలోని నల్లపూసలు
వసంతం సొంతం చేసుకున్నట్టుగా
కులుకుతూ పలికే కోయిలమ్మ
నైరాశ్యం
భయం
విరహం

నెరొలాక్

నలుపు రంగులోని అనేక ఛాయలు

NA 104

నేడే గొప్ప ప్రారంభం!



నోబుల్ -(మల్లేపల్లి)
రోజూ 3 ఆటలు : 2_30, 6_15, 9_30
—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడు 77వ రోజు
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



శ్రీనివాస — ఉప్పల్
నోబుల్ — మల్లేపల్లి
రోజు ఉదయంఆటలు మాత్రమే

విజయవంతమైన 10వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



సుదర్శన్ —70 ఎం.ఎం. ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్

రేపే గొప్ప విడుదల!
నరేందర్‌జేడి

మహా చోర్
రాజేష్‌ఖన్నా, నీటుసింగ్, ప్రేమ్‌చోప్రా
కామినికౌశల్, అరుణాఇరాని,
అన్వర్‌హుసేన్, మన్‌మోహన్.
అశోక్
11_30, 2_45, 6_00, 9_30

స్కైలైన్ ఆశా శోభన సంగీత్ శ్యామ్
11_30, 3_00, 6_15, 9_30
అడ్వాన్స్ బుకింగ్
అశోక్: ఉ॥ 11 గంటల నుండి 1 గంటవరకు
స్కైలైన్, ఆషా, శ్యామ్‌లలో ఉ॥ 11 నుండి 1 గంట సా॥ 4 నుండి 6 గం॥ శోభనలో ఆటల వేళల్లో
హబీబ్_నాందేడ్ గుల్జార్_బీదర్ విజై_హనంకొండ

19_11_76 శుక్రవారం గొప్ప పునఃప్రారంభం!
బాలాజీ_(ముషీరాబాదు)
3 ఆటలు 2_30, 6_15, 9_30



కృష్ణ, విజయనిర్మల

ప్లాజా
5వ హౌస్‌ఫుల్ వారం
రోజూ 3 ఆటలు: 1_15, 5_30, 9_30
మోసెస్ తన చేతులను ఊపినపుడు రెడ్‌సి రెండుగా చీలుతుంది. ఒక కారిడార్ ఏర్పడు తుంది. హెబ్రూ ప్రజలు ఈ కారిడార్ గుండా వెళ్తారు. ఈ విధమైన అద్భుత దృశ్యాలతో అధిక వ్యయంతో నిర్మింప బడిన చిత్రం:
ది టెన్ కమాండ్ మెంట్స్

అడ్వాన్స్ బుకింగ్:_
ఉదయం 9 నుండి 1 గంట

ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్న చరిత్ర సృష్టించిన కథా నాయకుడు నటరత్న పద్మశ్రీ ఎన్. టి. రామారావు నటించిన
జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, కవి రత్న కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన ముత్యాల మాల_ఏకవీర
యువ కవీంద్రుడు, డాక్టర్ సి. నారాయణరెడ్డి ఆణి ముత్యాలలాంటి మాటలు మిమ్మల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తాయి.
ఒక కవి హృదయంలో వెలసిన కమనీయ, రమణీయ గాథ
ప్రతి క్షణం మన హృదయాలలో నిలిచిపోయిన కమ్మని పాటలు.

1. తోటలో నారాజు తొంగి చూసెను నాడు
2. కృష్ణా: నీపేరు తలచినా చాలు.
3. ప్రతి రాత్రి వసంత రాత్రి
4. ఎంత దూరము అది ఎంత దూరము.
5. ఒక దీపం వెలిగింది
6. ఏ పారిజాతము లీయగలనో సఖీ

ఒక రసవత్తరమైన గాథనుచూచి మీరూ, మీ కుటుంబమూ ఆనందించండి:

"ఏకవీర"

సంగం-(ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్)
ప్రతి రోజూ ఉదయం 11_15 గంటలకు
—భాగ్యలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

కమల్
నేడు ఉదయం 11_15 గం॥కు
జయభేరి
(సరిక్రొత్త కాపి)
కా. ఎ. నాగేశ్వరరావు, అంజలి,
ఎస్. వి. రంగారావు.

రహత్
నేడు ఉదయం 11_00 గంటలకు
మోసగాళ్ళకు మోసగాడు
(కలర్)
కా॥ కృష్ణ, విజయనిర్మల, సత్యనారాయణ

శాంతి
(ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్)
నేడు ఉదయం 11_30 గంటలకు
వినోదావారి
చిరంజీవులు
(సరిక్రొత్తకాపి)
కా॥ ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి

వెంకటేశ
మార్నింగ్ షో
పురజనుల కోరికపై 2వ వారం
నేడు ఉదయం 11_15 గంటలకు
"పిడుగు రాముడు"
రామారావు, వాణిశ్రీ, రాజశ్రీ
రాజనాల, రాజబాబు.

నేడే చూడండి

జగత్ —సైదాబాద్
ఆటలు: 2_30, 6_00, 9_30.

నేడే చూడండి!
శ్రీదేవి ప్రొడక్షన్స్
పరమానందయ్య శిష్యుల కథ
(సరిక్రొత్త ప్రింటు)
అలంకార్—సికింద్రాబాదు
3 ఆటలు : 2_30, 6_15, 9_30
పూర్ణాపిక్చర్స్ రిలీజ్

3వ వారం
సాగర్‌లో నిర్మింపబడిన నూతన ఆలయంలో 'జై సంతోషిమా' దర్శనం చేసుకోండి
ఈ అవకాశం జారవిడువకండి.
జై సంతోషి మా
(సరికొత్త ప్రింటు) (కలర్)
సాగర్ —హైదరాబాదు
3 ఆటలు: 3_30, 6_30, 9_30.

ఈ హుండీలో వేయబడే కానుకలు హైదరాబాదు ముస్లింజంగ్‌పూల్‌లో గల సంతోషిమా ఆలయం నిమిత్తం వినియోగింపబడును.

13వ సంయుక్త వారం
చౌదరీ ఎంటర్‌ప్రైసెస్
హేరా ఫేరి
(ఈస్ట్మన్‌కలర్)
దర్శకుడు: ప్రకాశ్ మెహ్రా
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
సైరాబాను, అమితాబ్‌బచన్, వినోద్‌ఖన్నా
సులక్షణా పండిట్.
జమరుద్
సంగీత్_70ఎం.ఎం. ఆశా
(నేడు ఆఖరి 3 ఆటలు)
2_45, 6_00, 9_30.
రేపటినుండి మనోహర్‌కు మార్చబడుచున్నది

రేపే గొప్ప పునఃప్రారంభం!
(సరి క్రొత్త ప్రింటు)
రెగ్యులర్ ఆటలలో
"లవ్ ఇన్ టోక్యో"
(ఈస్ట్మన్ కలర్)
సంగీతం: శంకర్ జైకిషన్
జాయ్ ముఖర్జీ, ఆశాపరేఖ్, మెహమూద్, శోభాఖోటే, లలితాపవర్, ప్రాణ్
లత
3 ఆటలు : 3_30, 6_30, 9_30
—బిల్‌పాట్ రిలీజ్

గోపాలపల్లిలో ఒకరి హత్య
నిందితులకోసం పోలీసుల అన్వేషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17

కడపజిల్లా గోపాలపల్లి గ్రామంలో గత 11వ తేదీ ఉదయం 8_00 గంటలకు కొందరు కర్రలు, కత్తులు, తుపాకులు మొదలయిన మారణాయుధాలతో చింతకుంట పెద సుబ్బారెడ్డి ఇంటిపై దాడిచేసి, అతని తమ్ముడు చింతకుంట నాగిరెడ్డిని కాల్చిచంపినట్లు అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

సారాయి అమ్మకంపై తగువుల్ల ఈ దాడి జరిగిందని నిందితులు తప్పించుకొని పారిపోయారని, వారికై గాలింపు జరుగుతున్నదని ఈ అధికార వార్తలవల్ల తెలుస్తున్నది. దర్యాప్తు జరుగుతున్నది.

గండిసెకు నిప్పు అంటుకొని ముగ్గురిమృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 17

కడపజిల్లా జమ్మలబండ గ్రామంలో ఈ నెల తొమ్మిదవతేదీన ఒక గుడిసెకు నిప్పంటుకొనగా, దానిలో నిద్రిస్తున్న ఇద్దరు స్త్రీలు, ఆరురోజుల పసికందు ప్రాణాలు కోల్పోయారు.

కిరసనాయిల్ దీపంవల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి ఆలస్యంగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. మంటలు నార్పడానికి ఇరుగు పొరుగువారు ప్రయత్నించినప్పటికి లాభంలేక పోయింది.

పత్తిఘనాపూర్‌లో బలహీన వర్గాలకు రుణాల మంజూరీ

సంగారెడ్డి, నవంబర్ 17

సంగారెడ్డి తాలూకా పత్తిఘనాపూర్ గ్రామంలో గతఆదివారం బాలలదినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు హరిజనులకు బలహీనవర్గాలవారికి 340 ఇండ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు. స్థానిక యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్, హైదరాబాద్ స్టేట్‌బ్యాంక్ పటన్‌చెర్వు శాఖ మంజూరు చేసిన నాలుగులక్షల యాభై వేల రూపాయల రుణమంజూరీ పత్రాలను పంచిపెట్టారు. జిల్లాకలెక్టర్ శ్రీ వి. డాంగ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. గ్రామ సర్‌పంచ్ శ్రీ నరసింహారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టర్‌పై చర్య

న్యూఢిల్లీ, నవంబర్ 17

జాతీయం చేయబడిన ఒక బ్యాంకులో పనిచేస్తున్న ఒక అక్కౌంటెంటునూ, భారత ఉక్కు వ్యవహారాల సంస్థఆధ్వర్యంక్రింద గల ఒక ఫ్యాక్టరీ సూపరింటెండెంటునూ ఉద్యోగాల నుంచి బర్తరఫ్‌చేశారు. బ్యాంకు అక్కౌంటెంటు అనేక దొంగ చెక్కులను ఇవ్వడం, వాటిని ప్యాసు చేయడంవల్ల ఆ బ్యాంకుకు 1,62,000 రూపాయలనష్టం జరిగింది.

ఈ సంవత్సరం సెప్టెంబరులో, కేంద్ర నిఘా విభాగం సలహాపై సెంట్రల్ ఎక్సైజు అసిస్టెంటు కలెక్టరును నిర్బంధంగా రిటైరు చేశారు. కేంద్ర నిఘా విభాగం 19 మంది గెజిటెడ్ ఉద్యోగుల పైనా, ఆరుగురు నాన్‌గెజిటెడ్ ఉద్యోగులపైనా, పబ్లిక్ రంగసంస్థకు చెందిన ఒక ఉద్యోగిపైనా తీవ్ర చర్యలు తీసుకోవాలని సలహా యిచ్చింది. కేంద్ర సేవ పరిశోధక శాఖ పంపిన34 నివేదికలను పరిశీలించి, 8 మంది ఉద్యోగులపైన క్రమశిక్షణ ఉల్లంఘనకు చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

ప్రభాత్
రోజూ ఉ॥ 11-30 గంటలకు
మాంగల్యబలం
నాగేశ్వరరావు, సావిత్రి, కన్నాంబ, రేలంగి

సాగర్
నేడు ఉ॥ 11_30 గంటలకు
రౌడీలకు రౌడీలు
సత్యనారాయణ, జ్యోతిలక్ష్మి, విజయలలిత,

మినార్
నేడు ఉదయం 11_30 గంటలకు
మట్టిలో మాణిక్యం
కా॥ చలం, జమున, భానుమతి

దీపక్
మొదటి పర్యాయం
రోజూ ఉదయం 11_15 గంటలకు
కాశ్మీర్ బుల్లోడు
ఎమ్. జి. ఆర్. మంజుల, లక్ష్మి

సుదర్శన్ 35mm
నేడు ఉ॥ 11_15 గం॥కు
చిట్టిచెల్లెలు
కా: ఎన్. టి. రామారావు, వాణిశ్రీ,
హరనాథ్, పద్మనాభం

7వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



సంగం — హైదరాబాదు
నటరాజ్ — మహబూబ్‌నగర్
వెంకటేశ్వర—సంగారెడ్డి

విజయవంతమైన
10వ సంయుక్తవారం!
ఆడవాళ్ళు అపనిందలు
సుదర్శన్ 70 ఎం.ఎం.
రోజూ ఉదయం 11_15 గంటలకు
(రెగ్యులర్ షో రేట్లతో)
స్వామి—సనత్‌నగర్
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30
శాంతి_పాల్వంచ
రాధాకృష్ణ
మహబూబ్‌నగర్
— శ్రీ గాయత్రి పిక్చర్స్ రిలీజ్

ఆఖరి 3 ఆటలు



(సరిక్రొత్త ప్రింటు)
కా॥ నాగేశ్వరరావు, చలం, రాజశ్రీ,
సౌకార్ జానకి, రేలంగి.
కమల్ —(బాదర్‌ఘాట్)
రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30

నేడే పునఃప్రారంభం!
రోజూ 3 ఆటలు : 2_30, 6_15, 9_30



జగత్ (సైదాబాదు)
అశోక్ (మెదక్)
వెంకటేశ్వర
(మిర్యాలగూడ)
రేపటినుండి:- అశోక్ —నిజామాబాదు

విజయవంతమైన
6వ సంయుక్తవారం





దీపక్ — హైదరాబాద్
చిత్రాణి — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30 గం
రామా — వరంగల్
వినోద్ డీలక్స్ — ఖమ్మం
ప్రభాత్ _ (నిజామాబాద్)
—వేణు మూవీస్ రిలీజ్

నేడే చూడండి
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



అప్సర—లాల్‌దర్వాజ
అశోక్ — నిజామాబాదు
వెంకటేశ్వర — కరీంనగర్

నేడు 174వ రోజు
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

విజయలక్ష్మి_అమీర్‌పేట

నేడు ఆఖరు రోజు



బసంత్ - ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
ప్యారడైజ్ - ఎయిర్‌కూల్డ్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30
రేపటి నుండి:- అమర్ — చిలకలగూడ
లక్ష్మి_వరంగల్ అంపే_ఖమ్మం
వెంకటేశ్వర_కరీంనగర్
నేటి రాత్రి 9_30 గంటలకు వివిధభారతిలో ఈ చిత్రంపై చంద్రకళ సమర్పించు ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

విజయవంతమైన 7వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



ప్రభాత్—హైదరాబాదు
అపర్ణ—చిలకలగూడ

విజయవంతమైన 8వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: మ॥ 2_30, 6_15, 9_30



శ్రీ తారకరామ రిలీజ్.

సుదర్శన్35 ఎం. ఎం. — ఎయిర్‌కూల్డు హైదరాబాదు
రాజేశ్వర్ — సికింద్రాబాద్
ప్రభాత్ — ఖమ్మం
కృష్ణకళామందిర్ — వరంగల్
శ్రీనివాస — మిర్యాలగూడ
బాలకృష్ణ — కరీంనగర్
శ్రీ లక్ష్మి — నల్లగొండ

రేపటి నుండి గొప్ప పునఃప్రారంభం!



శారద, జమున, శోభన్‌బాబు, కాంతారావు, సత్యనారాయణ, రాజనాల
అలంకార్
3 ఆటలు: 2_30, 6_15, 9_30

ఆంధ్ర ప్రాంతంలో దిగ్విజయం పొందిన తర్వాత
రేపే గొప్ప విడుదల!



ప్రభాత్ రీగల్ అజంతా
రేపటి నుండి రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

లంచం తీసుకున్న డాక్టర్ అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 17

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు ఒక పేషెంటు నుండి వందరూపాయలు లంచం అడిగి తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు ఈనెల 12న పట్టుకున్నారు.

బుద్ధ ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చిన ఒక పేషెంటునుండి ఆయన లంచం తీసుకుంటున్నప్పుడు వారు అరెస్టుచేసి ఆ తరువాత వ్యక్తిగత హామీపై విడుదల చేశారు.

జనగామ విద్యార్థుల సేవా శిబిరం

జనగామ, నవంబర్ 17

జనగామ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈనెల రెండవ తేదీనుండి 16వ తేదీవరకు పాలకుర్తి గ్రామంలో సేవా శిబిరం నిర్వహించారు. ముగింపు సమావేశంలో కేంద్ర పౌరసరఫరాల ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, శాసనసభ్యుడు శ్రీ ఎ. యతిరాజారావు, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కె. అంజయ్య ప్రసంగించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

గ్రంథాలయాలకు గ్రాంట్లు పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 17

ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే గ్రాంటును జిల్లాల జనాభా ననుసరించి మనిషికి 20, 25 పైసల మేరకు పెంచాలని, ప్రతి జిల్లా సంస్థకూ సాలీనా కనీసం రెండు లక్షల రూపాయల మేరకు గ్రాంటు ఇవ్వాలని రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షుల మండలి ఇటీవలి సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

నూతన గ్రంథాలయాల ఏర్పాటు, సిబ్బంది నియామకాలపై విధించిన నిషేధాన్ని తొలగించాలని, జిల్లా గ్రంథాలయాలన్నిటికీ నాలుగైదు గ్రామశాఖలు నెలకొల్పటానికి అనుమతిఇవ్వాలని తీర్మానించారు. పార్ట్‌టైమ్ ఉద్యోగుల నెలజీతాన్ని కనీసం వంద రూపాయలకు పెంచేందుకు అనుమతి ఇవ్వాలి, వారికిచ్చే జీతాలను ప్రభుత్వమే భరించాలని, ప్రతిఏటా ఎయిడెడ్ లైబ్రరీలకిచ్చే ఆర్థిక సహాయాన్ని వెయ్యి రూపాయలకు పెంచాలని కోరుతూ తీర్మానం ఆమోదించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి రెండేసి లక్షల రూపాయల చొప్పున మంజూరుచేయాలని, విరాళాలుగాలభించిన భవనాలరిజిస్ట్రేషనుకు స్టాంప్ డ్యూటీలను మినహాయించాలని విజ్ఞప్తిచేశారు. రాజా రామమోహనరాయ్ ఫౌండేషన్ ఇచ్చే పుస్తకాలను ఆయా గ్రంథాలయాలు కోరినజాబితా ప్రకారం తెప్పించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునకవి శ్రీ పాటిబండ మాధవశర్మ, మంత్రి శ్రీ వెంకటరామారెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానాలు ఆమోదించారు.

గుంటూరు జిల్లా సంస్థ చైర్మన్ శ్రీ వై. వి. నర్సిరెడ్డి, నల్లగొండ జిల్లా సంస్థ చైర్మన్ శ్రీ కె. వి. రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాచైర్మన్ శ్రీ బి. వెంకటరామారావు, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ యం. కోటిరెడ్డి చర్చలలో పాల్గొన్నారు. మండలి కార్యదర్శి శ్రీ బి. వెంకటరామారావు వందన సమర్పణ చేశారు.

ఉన్నత ప్రదేశాలలో సంతానం తక్కువ

లండన్, నవంబర్ 17

ఉన్నత ప్రదేశాలు, సంతానప్రాప్తి ఈ రెండింటికీ ఒక సన్నిహిత సంబంధమున్నదని మానవోత్పత్తివిద్యార్థులు కనుగొన్నారు. అత్యున్నత ప్రదేశాల్లో అల్పపీడన వాయుప్రదేశాలలో ప్రాణవాయువు తగ్గిపోవడంచేత జీవానుగత శక్తి తగ్గి సంతానప్రాప్తితగ్గిపోతుందని ససెక్స్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యులు పేండ్యూస్ అన్నారు.

ప్రయోగాత్మక జంతువులలోను మానవులలోకూడా అత్యున్నత ప్రదేశాలకు వెళ్ళిన కొత్త తాత్కాలికంగా జన్మోత్పత్తి తగ్గిపోతుందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు సమోన్నత ప్రదేశాలలో నివసించే స్త్రీలు అత్యున్నత ప్రదేశాలకు ప్రయాణం చేసినప్పుడు వారికి ఋతు సంబంధమైన ఇబ్బందులు, సముద్రమట్టానికి దగ్గర ప్రదేశాలలో జన్మించిన శిశువుల బరువుకంటెఉన్నత ప్రదేశాలలోపుట్టినశిశువులబరువుతక్కువగా ఉంటుంది. సంతానోత్పత్తిమీద ప్రాణవాయువు తక్కువ కావడంవల్ల వచ్చే ప్రభావాన్ని గురించి ముఖ్యంగా ఈ కారణంగా సంతానోత్పత్తి తగ్గుతుందాఅన్నవిషయాన్నిపరిశీలిస్తున్నారు. పెరూవియన్ ఏండిస్‌లో 4 వేల మీటర్ల ఎత్తునఉన్న నునోవా అనే గ్రామీణ ప్రాంత నివాసులపైన వీరిపరిశోధనలు కేంద్రీకరింపబడ్డాయి. ఇది ఒక వ్యవసాయ క్షేత్రంలోఉండే సమాజం కనుక పొలాల్లో పనిచేయడానికి, పశువులను గొర్రెలను కాయడానికి నిరంతరం మానవ సహాయం కావాలి గనుక పెద్ద పెద్ద కుటుంబాలు ఉండడం వారికి అవసరం. ఆర్థిక ఒత్తిడుల మూలంగా పెద్దకుటుంబాల ఆవశ్యకతను గుర్తించిన కుటుంబనియంత్రణ పద్ధతులంటే అసలేమీతెలియని నునోవాస్త్రీలు ఇతర దిగువ ప్రాంతాలలో నివసించేవారి సోదరీమణులకంటే అధిక సంతానోత్పత్తి కలవారుకారు. ఈ తక్కువ సంతానోత్పత్తికి కారణం ఎత్తు ప్రదేశాలలో ప్రాణవాయువు తక్కువగా ఉండడంవల్లనే జరుగుతుందని పరిశోధకులు నిర్ణయించారు.

అమెరికా బాంబర్ విమానాలు పాకిస్తాన్‌కు అమ్ముతుందా?

న్యూయార్క్, నవంబర్ 17 (సమాచార్)

పాకిస్తాన్ తన సరిహద్దులను రక్షించుకోడానికి ఉపయోగించుకునే నిమిత్తం 110 ఎ-7 బాంబర్లను అమ్మవలసిందిగా ఫోర్డ్ ప్రభుత్వం సిఫార్సు చేసినట్టు ఇక్కడ అనధికారికంగా తెలిసింది.

ఎ-7 బాంబర్లను రక్షణ పరిభాషలో తేలిక రకం బాంబర్లని అంటారు. ఇవిసుమారు ఇంధనం నింపుకోవలసిన అవసరంలేకుండా 1080 కిలోమీటర్ల దూరంవరకూ బాంబులను తీసుకొనివెళ్ళి తిరిగి స్థావరానికి రాగలవు.

1975లో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయంపై ఆంక్షలను ఎత్తివేసినప్పుడు భారతదేశం ఆక్షేపణ తెల్పగా ఉపఖండంలో ఆయుధపోటీని ప్రోత్సహించే ఉద్దేశ్యం లేదని అమెరికా హామీ ఇచ్చింది. ఇప్పుడు రక్షణశాఖ కార్యదర్శి విల్లియం పి. క్లెమెంట్స్ విదేశాంగశాఖకు ఈ సిఫార్సును పంపించి. ఇటీవల పాకిస్తాన్ ఫ్రాన్స్ నుండి ఆయుధాల కొనుగోలుకు యత్నిస్తున్న దృష్ట్యా ఈ సిఫార్సుపై చర్యతీసుకొనే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

కొత్త అధ్యక్షుడు కార్టర్ ప్రభుత్వం వచ్చే జనవరిలో ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునేముందు కొత్త కాంగ్రెస్ (పార్లమెంటు) అనుమతిని పొందవలసి ఉంటుంది. తన ఎన్నికల ప్రచారంలో కార్టర్ ఆయుధాల అమ్మకం అనేది శాంతి పరిరక్షణకు దోహదం చేసేదిగా ఉండాలే తప్ప ఉద్రిక్తత పెంచడానికి దారితీయకూడదని అన్నారు. అయితే మన విదేశాంగ నీతిని ఆచరణలో పెడతామన్నారు.

గంజాయి దొంగ వ్యాపారికి రెండేళ్ల కఠిన శిక్ష

హైదరాబాదు, నవంబర్ 17

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుపాడుకు చెందిన వీరంకి అప్పయ్యకు అరవై కిలోల గంజాయిని అక్రమంగా ఉంచినందుకు రెండేళ్ల కఠిన శిక్ష, వెయ్యి రూపాయల జుర్మానా విధించారు. గత సంవత్సరం ఆగస్టు 1న పోలీసు ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ కేసు పట్టుకున్నారు.

భారత విధానాలకు ఝువకోవ్ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 17 (సమాచార్)

అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశం నిష్పక్షపాతంగా సిద్ధాంతాత్మక విధానాన్ని అవలంబిస్తున్నదని బల్గేరియా అధ్యక్షుడు టోడర్ ఝువకోవ్ నిన్న ఇక్కడ అన్నారు.

నిన్న ఝువకోవ్ గౌరవార్థం రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహమద్ అధికారవిందు ఇచ్చినప్పుడు మాట్లాడుతూ ఆయన స్పష్టంగా అన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

జగిత్యాల-505327.

టెండరు నోటీసు

నం: తేది:

ఈ దిగువ తెలిపిన పనికి రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్ద నుండి సీలు వేసిన టెండర్లు తేది: 2-12-1976 సాయంత్రం 3.00 గంటల వరకు మార్కెట్టు కమిటీ కార్యదర్శిగారి చేత స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైయున్న టెండరు దార్ల సమక్షమున తెరువబడును. టెండరు అంగీకరించు అధికారము ఏట్టి కారణము తెలుపకుండానే ఏ టెండరును గాని అన్ని టెండర్లు గాని నిరాకరించు అధికారము మార్కెట్టు కమిటీ కలిగియుండును.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు సుమారు విలువ	పని పూర్తిచేయు కాల పరిమితి	ధరావతు 2½	షెడ్యూలు ఫారం మరియు టెండరు ఫీజు	కంట్రాక్టు స్వభావము
1	సిమెంటు రోడ్ల పని	25,000/-	3 నెలలు	625	10-30	క్లా-2

ఇతర వివరములు మార్కెట్టు కమిటీ కార్యాలయము జగిత్యాల నుండి కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవచ్చును. టెండరు ఫారములు తేది 23-11-1976 నుండి 30-11-1976 వరకు మార్కెట్టు కమిటీ కార్యాలయము జగిత్యాల గారి నుండి పొందవచ్చును.

సం/- యం. ఏ. రహీం, ఎం. ఏ.
కార్యదర్శి

సం/- గారిసెట్టి సాంబమూర్తి
అధ్యక్షులు

భారత అమెరికా సంబంధాలు మెరుగవడంపై శాక్స్‌బీ హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 17 (సమాచార్)

భారత అమెరికాల మధ్య సంబంధాలు కొంత మందకొడిగానే అయినప్పటికీ క్రమంగా బాగుపడుతున్నందుకు తమకు సంతృప్తిగా ఉందని త్వరలో పదవీవిరమణ చేయబోతున్న అమెరికా రాయబారి శ్రీ విల్లియం శాక్స్‌బీ అన్నారు. ఉభయదేశాల మధ్య సంబంధాలు 1975లో అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధసరఫరానుపునరుద్ధరించినప్పటినుండి క్రమంగా చెడినవి.

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి యురేనియమ్ సరఫరా విషయంలో అమెరికా లోగడ ఇచ్చిన మాటకు కట్టుబడిఉండాలని తమ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్టు ఆయన వెల్లడించారు.

మంథనిలో సూపర్ బజార్

మంథని, నవంబర్ 17

మంథనిలో ఏర్పాటుచేసిన గౌతమీ సూపర్‌బజార్‌ను రాష్ట్రవిధానసభ స్పీకర్ శ్రీ రేబాలదశరథరామిరెడ్డి గత గురువారంనాడు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వ్యవసాయశాఖామంత్రి శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సూపర్‌బజార్ చీఫ్ ప్రమోటర్ శ్రీ ఎం. ప్రభాకరరెడ్డి నివేదిక సమర్పించారు. సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ వి. కిషన్‌రావు, శ్రీ జి. జనార్దనరెడ్డి, శ్రీ జి. శ్రీరాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజమల్లు శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ జి. రాములు ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ దశరథరామిరెడ్డి ఇక్కడ రైతులకు స్టేట్ బ్యాంక్ మంజూరు చేసిన ఋణమంజూరీ పత్రాలను, పట్టా సర్టిఫికేట్లను పంచిపెట్టారు. ముందుగా శ్రీ వి. కిషన్‌రావు అతిథులకు స్వాగతం చెప్పారు. స్థానిక మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి సత్యభామ వందన సమర్పణ చేశారు.

విశాఖ కాల్టెక్స్‌లో బొంబాయి హై క్రూడాయిల్ శుద్ధి

విశాఖపట్నం, నవంబర్ 17 (సమాచార్)

బొంబాయి హై ప్రాంతంలో ఉత్పత్తి చేస్తున్న క్రూడ్‌ఆయిల్‌ను స్థానికకాల్టెక్స్ సంస్థ మొట్టమొదటిసారిగా శుద్ధిచేయడం ప్రారంభించింది.

సంస్థ మేనేజర్ శ్రీ వి. శ్రీనివాస్ ఈ విషయాన్ని నేడు సమాచార విలేకరికి తెలిపారు.

గత గురువారంనాడు 21 వేల టన్నుల క్రూడ్ ఆయిల్ బొంబాయి హై నుండి ఇక్కడికి వచ్చిందని, ఆదివారం నుండి శుద్ధిచేయడం ప్రారంభమైందని శ్రీ శ్రీనివాస్ చెప్పారు.

ఒకటిరెండు రోజులలో శుద్ధిచేయడం పూర్తికావచ్చని ఆయన అన్నారు.

నగరంలో వదంతులు

(ఆంధ్రభూమి విలేకరి)

సికింద్రాబాదు, నవంబర్ 17

వ్యాధి నిరోధక టీకాలు, ఇంజెక్షన్లవల్ల పిల్లలు మరణిస్తున్నారని నగరంలో వ్యాపించిన వదంతులను అధికార వర్గాలు ఖండించాయి.

గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థులు సికింద్రాబాద్‌లో వివిధ బస్తీలకు వెళ్ళి అక్కడ పిల్లలకు టీకాలను ఇస్తున్నారు. పిల్లలకు బలవంతంగా టీకాలుఇస్తున్నారని ఈ టీకాలవల్ల ఒక పిల్లవాడు మరణించాడని మరి ఇద్దరు అస్వస్థులయినారని వదంతి ప్రచారంలో ఉన్నదని ఇది నిజంకాదని గాంధీ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఒకరు చెప్పారు.

ఈ వదంతులను నమ్మరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మెదక్‌లో పాల శీతల కేంద్రం

మెదక్, నవంబర్ 17

మెదక్‌లో ఏర్పాటు చేసిన పాలశీతల కేంద్రానికి రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గురుదాస్ గత శనివారం ప్రారంభోత్సవం చేశారు.

శాసన సభ్యుడు శ్రీ రామచంద్రరావు పాడి అభివృద్ధిసంస్థ రీజనల్ మేనేజర్ శ్రీ ఎ. సంజీవరెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు.

నిజామాబాద్ క్లాత్‌షాప్ ఎంప్లాయీస్ యూనియన్

నిజామాబాద్, నవంబర్ 17

ఇటీవల ఇక్కడఏర్పాటుచేసిన నిజామాబాద్ క్లాత్‌షాప్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయానికి స్థానిక బట్టల వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ హెచ్. నరసయ్య ప్రారంభోత్సవం చేశారు. వర్తకులసంఘం అధ్యక్షుడు శ్రీ ముక్కా చంద్రశేఖరరావు ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ డి. కాంతారావు అతిథులకు స్వాగతం చెప్పారు. శాసన సభ్యుడు డాక్టర్ వి. చక్రధరరావు శ్రీ రామయ్య, శ్రీ ఎం. సింహాచలం, శ్రీ ఎస్. గిల్డా ఈ ఎ.ఎస్. పోశెట్టి శ్రీ కె. బ్రహ్మయ్య ప్రభృతులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం ఈ క్రింది వారితో సంఘ కార్యవర్గం ఏర్పాటైనది. అధ్యక్షుడు శ్రీ కె. విఠల్ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. కె. కరీమ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. శ్రీశైలం సహాయకార్యదర్శి శ్రీ టి. మాణిక్యం కోశాధికారి శ్రీ పి. జగన్నాథం మరి పన్నెండుమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు. శ్రీ డి. కాంతారావు సంఘసలహాదారుగా ఉంటారు.

సవరణ

నవంబర్ 16వ తేదీ 'ఆంధ్రభూమి'లో పెద్దపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ కార్యవర్గంలో శ్రీ టి. కోటిరెడ్డి, శ్రీ వి. శంకర్ పేర్లు ప్రచురింపబడినవి. వారిద్దరూ కార్యవర్గ సభ్యులు కారని తనకు అందిన తప్పుడు సమాచారంవల్ల ఆ వార్త పంపబడినదని మా విలేకరి తెలియజేస్తున్నారు.

—ఎడిటర్



లిచెన్‌సా
వాడండి
TG

సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాదు

హైదరాబాదు ఉప్పల్‌లో సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన నివాస భవనాల వార్షిక రిపేర్లు మరియు మెయింటనెన్స్‌కు 26-11-76వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు సీలువేయబడిన పర్సంటేజి టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 1, సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాదు వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 48,981/-. టెండరు ఫారాలను రు. 20/-లు చెల్లించి 24-11-76 తేదీవరకు పొందవచ్చును. ఇతర వివరాలకు 10-11-76వ తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నలు చూడవచ్చును.

DAVP-63(666)76

టెండరు ప్రకటన

దిగువ నుదాహరించిన వస్తువులను "యథాతథస్థితి" పై విక్రయించుటకు 30-11-76వ తేదీలోగా సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. ఆసక్తిగల పార్టీలు మేనేజర్, ది ఇండియన్ హ్యూమ్‌పైప్ కంపెనీ లిమిటెడ్, ముషీరాబాద్ (చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ ఎదుట) హైదరాబాదు-20ను శుక్రవారాలు మినహా మిగతా రోజులలో ఉదయం 9 నుండి 12 గంటలు మరియు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు సంప్రదించి, మెటీరియల్స్‌ను తనిఖీ చేసుకొని అమ్మకపు నిబంధనలను సేకరించుకొనవలసినదిగా కోరడమైనది.

నూనె ఇంజనులు	4నెం
వేబ్‌ర్ ప్యాన్లు	3నెం
హైపుర్లై టప్పు	3నెం
వెల్డింగ్ జనరేటరు	1నెం

(జెకోస్లోవేకియా తయారీ)

వివిధరకాల స్క్రాప్

ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ లిమిటెడ్ తరఫున
మేనేజర్

పొలం పనులు

రబీ వరి నారుమళ్లను ఈ నెలలోనే పోయాలి. ఇప్పుడు నారుమళ్లు పోసుకొని వచ్చేనెలలో వీలైనంత ముందుగా నాట్లు వేసుకున్నట్లయితే పంట దిగుబడులను ఎక్కువగాపొందే అవకాశంవుంటుంది, ముందుగా నాటిన పైరుకు చివరి దశలో నీటి ఎద్దడి లేకుండా వుంటుంది. ఈ నెలలో వాతావరణం పైరు పెరుగుదలకు బాగాఅనుకూలంగా కూడా వుంటుంది. ఎరువులను పైరు బాగా వినియోగించుకోగలుగుతుంది కూడ. అంతే గాక తెల్లకంకి పురుగు బారి నుండి పైరు తప్పించుకోగలుగుతుంది. ఈ ప్రయోజనాలన్నీ కూడా ముందుగా నాటిన రబీ వరిపైరు నుండి ఆలస్యంగా నాటిన రబీ వరిపైరు కంటే ఎక్కువ దిగుబడులను పొందటానికి దోహదం చేస్తాయి. రకాలను ఎన్నుకునే టప్పుడు కూడ రైతులు తగిన శ్రద్ధ తీసుకోవాలి. తక్కువ దిగుబడినిచ్చే దేశవాళీ వరి రకాలకు బదులు ఎక్కువ దిగుబడినిచ్చే మధ్య కాలపరిమితిగల అధిక దిగుబడి వరి రకాలను అంటే:- సుమారు నూటముప్పై నూటనలభై రోజుల కాలపరిమితిగల జయ, ఆర్.పి. నాలుగు-పద్నాలుగువంటి రకాలను ఎన్నికచేసుకొని సాగు చేసుకోవటం లాభదాయకంగా వుంటుంది. ఈ రకాల విత్తనాలను సేకరించుకొని వెంటనే నారుమళ్లు పోసుకోవాలి. ఇప్పుడు నారుమళ్ళు పోసుకుంటే నాట్లు ముందుగా జరపటానికి వీలౌతుంది. కనుక ఇంకా నారుమళ్ళు పోయనిచోట్ల వెంటనే నారుమళ్ళు పోయటం ప్రారంభించాలి.

ప్రత్తిపైరుమీద కాయతొలిచే పురుగు నివారణకు యాభై శాతం కార్బోరిల్‌పొడిని ఎకరానికి రెండు కిలోలను గాని ఇరవై శాతం ఎండ్రిన్‌ను ఎకరానికి ఇరువందల మిల్లీలీటర్లనుగాని ముప్పైఐదు శాతం ఎండోసల్ఫాన్‌ను ఎకరానికి నాలుగువందల యాభై మిల్లీలీటర్లనుగాని నలభై శాతం మోనోక్రోటోఫాస్‌ను ఎకరానికి మూడు వందల మిల్లీలీటర్లనుగాని యాభైశాతం పెరాథియాన్‌ను ఎకరానికి రెండువందల యాభై మిల్లీలీటర్లనుగాని నీటిలో కలిపి పైరుమీద చల్లాలి. అవసరాన్నిబట్టి తరువాత పదిహేను రోజులకు ఈ మందులలో ఏదో ఒక మందును మళ్ళీ పైరుమీద చల్లటం మంచిది.

ఆకాశవాణి

శుక్రవారం 19-11-76

హైదరాబాద్-ఎ

ఉదయం 6-10 భక్తిరంజని అన్నపూర్ణాష్టకం, సంప్రదాయకీర్తనలు 7-15 గాంధీమార్గం 8-30 వరలక్ష్మీ విజయరావు వీణ మధ్యాహ్నం 12-40 కార్మికుల కార్యక్రమం నవభారతంలో యువజనుల పాత్ర-ప్రసంగం సాయంత్రం 5-45 సంగీతసుధ: శ్రీరంగం గోపాలరత్నంగానం 6-35 మందారమాల నవజీవనరాగం-జి. కృష్ణమూర్తి కథ. పాట 8-45 లలితసంగీతం ఎమ్. వెంకటగోపాలం 9-30 దక్షిణప్రాంత సంగీతసభ: ఎస్.ఎస్. పద్మజ: గానం.

హైదరాబాద్-బి

ఉదయం 9-05కు మధ్యాహ్నం 2.00కు తిరిగి రాత్రి 9-00 శాస్త్రీయ సంగీతం రాత్రి 9-30 నైరంగ్.

యువవాణి

ఉదయం 7-05 సుగమసంగీత్ శ్యామల్ దివాకర్ 7-50 యువవినోదిని సంతానమ్మ సోది-సి. భాస్కర్‌గౌడ్ కవిత సాయంత్రం 6-10 కర్ణాటక సంగీతం టి. విజయలక్ష్మి: గానం. 7-05 చైతన్యప్రవంతి యువకళంలో నవకిరణాలు.

విజయవాడ

ఉదయం 8-30కు తిరిగి మధ్యాహ్నం 12.00కు వెలది సుబ్బారావు: వేణువు మధ్యాహ్నం 1-30 తరుణీమండలి భారత మహిళామండలి సమర్పించు కదంబకార్యక్రమం. సర్వహర కోశా రత్నమాల సాయంత్రం 5-45 ఓలేటి వెంకటేశ్వర్లు గానం 8-30 యువవాణి. 9-15 స్పాట్‌లైట్

మణిమాల

మధ్యాహ్నం 12 గంటలకు మణిమాల కార్యక్రమంలో యుగళగీతాలు.

హెక్టారుకు 136 క్వింటాళ్ల గోధుమ

జబల్పూరు, నవంబర్ 17 (సమాచార్)

పన్నా గ్రామానికి చెందిన మంగలాల్ భాయి తక్కర్ హెక్టారుకు 136 పాయింట్ 85 క్వింటాళ్ల గోధుమ పండించి మధ్యప్రదేశ్‌లో రికార్డు స్థాపించారు.

జిల్లాపరిషత్ ఉద్యోగికి ఇంక్రిమెంట్లు నిలుపుదల

హైదరాబాద్, నవంబర్ 17

ఇంతకు ముందు మేడ్చల్‌లో జిల్లా పరిషత్ సూపర్‌వైజరుగా పనిచేసిన టి. సురేంద్రకుమార్‌కు రెండు ఇంక్రిమెంట్లు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక కంట్రాక్టరుకు పని చేయకుండానే బిల్లు మంజూరుచేసి ప్రభుత్వానికి 10,336 రూపాయలనష్టం కలిగించినట్టు ఆయన మీద ఆరోపణ ఉన్నందున ఈ చర్య తీసుకొన్నారు. రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ ఈ కేసు కనుగొన్నది.

వెంకటేశ్వరా గ్రూప్ మొదటి డ్రా లేదా తరువాతి డ్రాలలో మేము మా పద్ధతినే అవలంబిస్తాము. మా మొదటి డ్రా హైదరాబాద్‌లో 1976 నవంబర్ 21వ తేదీన జరుగును.

వెంకటేశ్వరా గ్రూప్ మొదటి డ్రా హైదరాబాద్ రామ్‌కోట్ ఎడెన్‌బాగ్ క్రైన్ భవన్ హాలులో 1976 నవంబర్ 21వ తేదీన సాయంత్రం 4-30 గంటలకు జరుగును.

కృష్ణా మరియు వెంకటేశ్వరా గ్రూప్ సభ్యులందరూ తమ నెలసరి వాయిదాలను ప్రతి నెలా 15వ తేదీలోగా కంపెనీ బ్రాంచినైనా లేక ఆంధ్రా బ్యాంక్ బ్రాంచిలో పూర్తి చేయు. పాస్‌బుక్ నెంబరు మరియు గ్రూపు పేరు తెల్పుతూ చెల్లించాలి.

ఎల్లరకు ఆహ్వానము:-

ఈ డ్రాలో మా ఏజంట్లు, సభ్యులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయమొనరింప ప్రార్థన.

డ్రా విధానము:-

ప్రేక్షకుల ముందు డ్రమ్ములను వుంచెదము. చిన్న సంచీలలో కవరు చేయబడి 0 నుండి 9 వరకు నెంబర్లుగల 10 డిస్కుల సెట్‌ను ఈ డ్రమ్ములలో వుంచెదము ఈ డ్రమ్ములను అటు ఇటూ త్రిప్పుతాము. పానెల్ జడ్జీలలో ఒకరు లేదా మీలో ఒకరిచే ఈ డ్రమ్ములనుండి డిస్కులలో ఒక దానిని తీయబడును. తరువాతి ఒక దాని వెంట ఒకటి బహుమతి నెంబరు వచ్చేవరకు తీయబడును.

మొదటి డ్రాలో మీ బహుమతులు:-

ఒక బహుమతి రు. 1000/- మరియు రు. 500/-

అదనపు బహుమతులు:-

రు. 5000 * రు. 3500 * రు. 2500 * ఒక్కొక్కటి ఒకో బహుమతి రు. 700/- రు. 500/- ఒక్కొక్కటి రెండు బహుమతులు,

బోనస్ 2.00 బహుమతులు రు. 10/ ల వంతు (పది)న మొత్తం రు. 34 900/-

లాట్లు ఏ విధంగా తీయబడునామో ఈఫొటోలో చూడండి.

ఎడమ:- శ్రీ సుభాష్ దోషి: చైర్మన్-మేనేజింగ్ డైరక్టర్, జి. ఎస్. యు. సినీతారలు:, సోనియాసహాని, రెహానాసుల్తానా వగైరాలు.

గుజరాత్ సేవింగ్స

హెచ్. ఓ: 518, కల్బాదేవిరోడ్. బొంబాయి-400002
ఫోన్: 310605, 310533, 313458.

దర్శకత్వం: హనుమాన్ ప్రసాద్ నిర్మాత: వి.కె. ప్రసాద్

విజయవంతమైన
6వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు
2–30, 6–15, 9–30

శాంతి
ఎయిర్ కూల్డ్ హైదరాబాద్

రీగల్
ఎయిర్ కూల్డ్ ఖైరతాబాద్

అంజలి
సికిందరాబాద్

దుర్గాకళామందిర్
వరంగల్

సుందర్
ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్
అన్ని థియేటర్లలోనూ రోజూ
ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు
సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు
పై తరగతులకు కలదు.

నవతా ఆర్ట్స్

అమెరికా అమ్మాయి

ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: ఎన్. కృష్ణంరాజు దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు

రేపే
బ్రహ్మాండమైన విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
రేపటి నుండి 21వ తేదీ
ఆదివారంవరకు
రోజూ 4 ఆటలు:
ఉ॥ 11-15, 2-30, 6-15, 9-30

సుదర్శన్–70ఎం.ఎం
ఎయిర్ కూల్డ్, హైదరాబాద్

ప్యారడైజ్
సికిందరాబాదు

మీరా
ఎయిర్ కూల్డ్, ఖైరతాబాదు

కాకతీయ
వరంగల్

అంబే
ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్
అన్ని థియేటర్లలోనూ రోజూ
ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు
సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు
పై తరగతులకు కలదు.

రోజూ 3 ఆటలు 2–30, 6–15, 9–30



వెంకటేశ–ఎయిర్ కండిషన్డ్ హైదరాబాదు అజంతా–సికిందరాబాద్ సెలక్టు–బొల్లారం నటరాజ్–నల్గొండ పూర్ణా పిక్చర్ ప్యాలెస్–కొత్తగూడెం

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini DeviRoad, Secunderabad, Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E.E, Editor Gora Sastry.